జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 146 | హైదరాబాద్, మార్చి 19 శనివారం 2022 | 8 పేజీలు | వెల : 5.00



## వేగంగా మారుతున్న ... తెలంగాణ రాజకీయాలు..

### వచ్చే ఎన్నికలే లక్ష్యంగా బరిలోకి ఆమ్ ఆద్మీ పార్టీ..వ్యూహమిదే!

మరో ఏడాదిలో ముందస్తుగా అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని భావిస్తున్న తెలంగాణలో మెల్లిగా రాజకీయ ముఖచిత్రం మారుతోంది. ప్రస్తుతం ప్రధానంగా కనిపిస్తున్న పార్టీలకు అదనంగా మరిన్ని పార్టీలు రంగంలోకి దిగబోతున్న సంకేతాలు అందుతున్నాయి. ప్రస్తుతం అందుతున్న సమాచారం దీన్ని ధృవీకరిస్తోంది. ప్రస్తుతం తెలంగాణాలో చాలా పార్టీలున్నా అందులో తెలంగాణ రాష్ట్ర సమితి, భారతీయ జనతాపార్టీ, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీల మధ్యే త్రిముఖ పోటీ వుంటుందన్న అంచనాలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. చిరకాలంగా స్తబ్దగా మారిపోయిన వామపక్షాలకుతోడు మరిన్ని చిన్నా చితకాపార్టీలు కూడా తెలంగాణలో మనుగడలో వున్నాయి అనేలా అప్పుడప్పుడు దర్శనమిస్తుంటాయి. ఇంకోవైపు సోదరునితో విభేదాలు కావచ్చు.. మరేదైనా కారణం కావచ్చు ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సోదరి వైఎస్ షర్మిల కూడా తెలంగాణ రాజకీయ యవనికపై తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ స్థాపించి.. తమ కుటుంబానికి కలిసొచ్చిన పాదయాత్ర ద్వారా ప్రజల్లోకి వెళుతున్నారు. అయితే తెలంగాణ మూలాలు అంతంత మాత్రంగా వున్న షర్మిలను ఈ రాష్ట్ర ప్రజలు ఏ మేరకు ఆదరిస్తారన్నది ప్రశ్నార్థకమే. కరోనా కారణంగా నిలిపి వేసిన పాదయాత్రను షర్మిల మార్చి రెండో వారం నుంచి మళ్ళీ ప్రారంభించారు. ఇక మూడు ప్రధాన పార్టీలు టీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్‌లు ముందస్తు వ్యూహాలకు అనుగుణంగా రాజకీయ కార్యకలాపాల వేగం పెంచాయి. అదేసమయంలో మూడు పార్టీల మధ్య మాటల యుద్ధం కూడా పదునెక్కింది. ఇదిలా వుంటే.. తాజాగా ఢిల్లీ నుంచి దండయాత్రగా బయలుదేరిన ఆమ్ ఆద్మీ పార్టీ ఇటీవల పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయఢంకా మోగించిన సంగతి తెలిసిందే. 117 స్థానాలున్న పంజాబ్ అసెంబ్లీలో ఏకంగా నాలుగింట మూడొంతుల సీట్లు.. అంటే 92 సీట్లను గెలుచుకుంది. అంతకు ముందు ఏ మాత్రం రాజకీయ అనుభవం లేని స్టాండప్ కమేడియన్ భగవంత్ సింగ్ మాన్‌ను పంజాబ్ ముఖ్యమంత్రిని చేసింది ఆమ్ ఆద్మీ పార్టీ. అవినీతిరహితంగా పాలించడమే కాకుండా.. అనేక ఉచిత తాయిలాలను అందిస్తే ప్రజల (మిగతా 2లో..)

## ఎస్జీటీ పోస్టుకు బీఈడీ వాళ్లు అర్హులే..?

### తెరపైకి మళ్లీ అర్హత వివాదం



హైదరాబాద్ : త్వరలో టీచర్ల భర్తీ ప్రక్రియను ప్రభుత్వం చేపట్టనుండటంతో ఎస్జీటీ పోస్టుకు ఎవరు అర్హులు? కాదు? అనే చర్చ మళ్లీ తెరపైకి వచ్చింది. దీంతో అభ్యర్థుల్లో గందరగోళం ఏర్పడింది. జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి(ఎన్‌సీటీఈ) 2018 జూన్‌లో విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ ప్రకారమైతే ఎస్జీటీ పోస్టులకు బీఈడీ అభ్యర్థులు కూడా అర్హులుగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో త్వరలో వెలువడే టీచర్ పోస్టుల భర్తీలో ఎస్జీటీ పోస్టుకు బీఈడీ అభ్యర్థులు కూడా పరీక్ష రాయొచ్చు. అసెంబ్లిలో సీఎం కేసీఆర్ ప్రకటిస్తూ 13వేలకు పైగా పాఠశాల విద్యాశాఖలో పోస్టులను భర్తీ చేయనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. టీచర్ బదిలీల ప్రక్రియ అనంతరం ఏర్పడిన ఖాళీలను కలుపుకుంటే మొత్తం 19 వేల పోస్టులు ఉంటాయి. ముందస్తుగా ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఈ 13 వేల పోస్టుల్లో సుమారు ఆరేడు వేల వరకు ఎస్జీటీ పోస్టులు కాగా మిగతావి స్కూల్ అసిస్టెంట్, పీఈటీ, హిందీ పండిట్ పోస్టులు ఉండనున్నాయి. రాష్ట్రంలో డీఈడీ చేసేని వారు దాదాపు లక్షా 30వేల మంది, బీఈడీ చేసీన వారు సుమారు 3 లక్షల మందికి పైగా ఉన్నారు.ప్రస్తుతం చేస్తున్న వారు అదనం. దీంతో రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మందికి పైగా అభ్యర్థులు ఎస్జీటీ పోస్టు, స్కూల్ అసిస్టెంట్ పోస్టుకు పోటీ పడే అవకాశం ఉంది. మొత్తం అభ్యర్థుల్లో కేవలం 3 నుంచి 4 లక్షల మంది బీఎడ్ అభ్యర్థులే స్కూల్ అసిస్టెంట్ (మిగతా 2లో..)

## పెగాసస్ పెను దుమారం..

### మమతకు రాంగ్ ఇన్ఫర్మేషన్ వెళ్లిందంటున్న టీడీపీ తమ్ముళ్లు



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లోనూ పెగాసస్ ప్రకంపనలు మొదలయ్యాయి. హైవోల్టేజ్ హీట్‌ను రాజేస్తున్నాయి. నిన్న పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ కొన్ని సంచలన కామెంట్స్ చేశారు. జస్ట్ 25 కోట్లు చెల్లిస్తే.. పెగాసస్ సాఫ్ట్‌వేర్ ఇస్తామంటూ తమకు 3ఏళ్ల క్రితమే ఆఫర్ వచ్చిందని కానీ రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకునే పెగాసస్‌ను తమ ప్రభుత్వం వ్యతిరేకించిందని స్పష్టం చేశారు. అయితే ఇదే టైమ్‌లో చంద్రబాబు అప్పట్లో ఈ స్పైవేర్ వాడరని ఆమె చెప్పినట్లు తెలుస్తోంది. ఆ కామెంట్స్‌తో ఏపీలో రచ్చ రాజుకుంది. మమత కామెంట్స్‌ను ఖండించారు నారా లోకేశ్. పెగాస స్ సాఫ్ట్‌వేర్‌ను గతంలో టీడీపీ ప్రభుత్వం ఉపయోగించిందన్న వార్తల్లో నిజం లేదన్నారు. చట్ట వ్యతిరేక పనులను చంద్రబాబు ఎప్పుడూ అనుమతించరని స్పష్టం చేశారు. పెగాసస్ స్పైవేర్‌ను తాము ఉపయోగిస్తే జగన్ అధికారంలోకే వచ్చేవారా..? అని ప్రశ్నించారు. టీడీపీ తప్పులు వెతకడానికి.. అధికారంలోకి వచ్చిన వెంటనే ఐటీ సహా అన్ని శాఖలకు సంబంధించిన ఫైళ్లను సీఎం జగన్ తనిఖీలు చేయించారని అన్నారు. టీడీపీ ప్రభుత్వం పెగాసస్ సాఫ్ట్‌వేర్‌ను కొనుగోలు చేసిందని మమతా బెనర్జీ నిజంగానే కామెంట్ చేసి ఉంటే.. ఆమెకు రాంగ్ ఇన్ఫర్మేషన్ వెళ్లి ఉండొచ్చని లోకేశ్ అనుమానం వ్యక్తం చేశారు. ఇక ఇప్పుడు ఇదే ఇష్యూపై టీడీపీ సీనియర్ నేత అయ్యన్నపాత్రుడు ట్వీట్ చేశారు. చంద్రబాబు ప్రభుత్వం పెగసిస్ సాఫ్ట్ వేర్ కొనలేదని స్వయంగా అప్పటి డీజీపీ సవాంగే చెప్పారంటూ ట్వీట్ చేశారు. సమాచార హక్కు చట్టం ప్రకారం కర్నూలు జిల్లాకి చెందిన నాగేంద్ర ప్రసాద్ అనే వ్యక్తి అడిగిన ప్రశ్నకు.. డీజీపీ ఇచ్చిన సమాధానాన్ని ట్యాక్ చేశారు.



### 28న యాదాద్రిలో మహాకుంభ సంప్రోక్షణ..

**హాజరు కానున్న సీఎం కేసీఆర్**

యాదాద్రి/హైదరాబాద్, : యాదాద్రి మహాకుంభ సంప్రోక్షణకు సర్వం సిద్ధమైంది. ఈనెల 28 నుంచి మూలవిరాట్ దర్శనానికి అనుమతిస్తామని యాదాద్రి ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) గీతారెడ్డి తెలిపారు. ఈనెల 28న నిర్వహించే పూర్ణాహుతి తర్వాత మహాకుంభ (మిగతా 2లో..)

## నోబెల్ శాంతి పురస్కారానికి జెలెన్ స్కీ పేరు..!



రష్యాతో పోరాడుతున్న ఉక్రెయిన్ అధ్యక్షుడికి అరుదైన గౌరవం దక్కింది. 2022 నోబెల్ శాంతి పురస్కారానికి జెలెన్ స్కీని నామినేట్ చేయాలని మాజీ, ప్రస్తుత యూరోపియన్ యూనియన్ రాజకీయ నేతలు నార్వేజియన్ నోబెల్ కమిటీకి లేఖ రాశారు. ఈ కారణంగా నామినేషన్ ప్రక్రియను మార్చి 31 వరకు పొడగించారు. ఈ ఏడాది నోబెల్ బహుమతులను అక్టోబర్ 3 నుంచి 10 వరకు ప్రకటించనున్నారు. 2022 నోబెల్ శాంతి బహుమతి కోసం 251 మంది వ్యక్తులు, 92 సంస్థలు దరఖాస్తు చేసుకున్నాయి.

**ఆస్పత్రిని సందర్శించిన జెలెన్ స్కీ**

రష్యా దాడులను జెలెన్ స్కీ సైన్యం తిప్పికొడుతూనే ఉంది. ప్రజల్లో మరింత ఉత్సాహం నింపేందుకు ఆయన స్వయంగా రంగంలోకి దిగారు. రష్యా దాడిలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని జెలెన్ స్కీ పరామర్శించారు. కీవ్ సమీపంలోని వోర్టెల్ పట్టణంలోని ఓ ఆస్పత్రిని జెలెన్ స్కీ సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు బాధితులను ఆయన కలుసుకున్నారు. కొంత మంది జెలెన్ స్కీతో సెల్ఫీలు దిగారు. ఓ టీనేజర్ జెలెన్ స్కీను టిక్ టాక్ స్టార్‌గా చెప్పుకొచ్చింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు అని తెలియని ఆమె.. మీ గురించే టిక్‌టాక్‌లో మాట్లాడుకుంటున్నారంటూ జెలెన్ స్కీని ఉద్దేశించి చెప్పుకొచ్చింది. అయితే ఆయన కూడా నవ్వుతూ ముందుకు కదిలారు.

## ఉక్రెయిన్‌కు సాయం చేస్తూనే ఉంటాం..

### ఐక్యరాజ్య సమితిలో భారత్ స్పష్టీకరణ




ఉక్రెయిన్: ఉక్రెయిన్‌లో పరిస్థితులు దారుణంగా మారుతున్నాయని, మానవ సంక్షోభం అంచుల్లోకి వెళున్నదని, తాము మాత్రం ఉక్రెయిన్‌కు సాయం అందిస్తూనే ఉంటామని ఐక్యరాజ్య సమితిలో భారత్ స్పష్టం చేసింది. భద్రతా మండలిలో ఇండియా తరపున ప్రాతినిథ్యం వహించిన టీఎస్ తిరుమూర్తి మాట్లాడారు. ఉక్రెయిన్‌లో పరిస్థితులు చేయి దాటిపోకుండా ప్రపంచ దేశాలు వెంటనే సిద్ధం కావాలని కోరారు. ఉక్రెయిన్‌లో బాంబులు, క్షిపణుల దాడికి బలైన ముప్పు ఎదుర్కొంటున్న కుటుంబాల కోసం అత్యవసరంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మానవతం, తటస్థం, నిష్పక్షపాతం, సేచ్ఛ ప్రాతిపదికన ఉక్రెయిన్‌లో ప్రజలకు సహకరించి వారిని ముప్పు నుంచి కాపాడుకోవాలని అన్నారు. ఈ చర్యలను రాజకీయ చేయవద్దని విజ్ఞప్తి చేశారు. అమాయక ప్రజలు చనిపోతున్నారని, శరణార్థులు, నిరాశ్రయులుగా మారిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా బాంబులు పడుతున్న ప్రాంతాల్లో.. మానవ జీవన స్థితిగతులు క్షీణించిపోతున్నాయని వివరించారు.

## జూబ్లీహిల్స్ కారు ప్రమాదంలో కీలక మలుపు..

### వ్యక్తమవుతున్న అనేక సందేహాలు..!



హైదరాబాద్: జూబ్లీహిల్స్ కారు ప్రమాదం కేసు అనేక మలుపులు తిరుగుతోంది. అసలు ఏం జరుగుతుందో, నేరస్థులెవరో తెలియని అయోమయం నెలకొంది. పోలీసులు, తాజాగా ఇద్దరిని అరెస్టు చేసినా, వారే ఆ కారు నడిపారా? లేక ఇంకా ఎవర్నైనా తప్పించడానికి వీరిని అరెస్టు చేశారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.కారు యాక్సిడెంట్ కేసులో తాజాగా ఇద్దరిని అరెస్టు చేశారు పోలీసులు. మీర్జా, అతని కుమారుడిని అరెస్టు చేసినట్టు వెల్లడించారు పోలీసులు. కానీ, అసలు కారులో ఎంతమంది ఉన్నారనేది ఇప్పటికీ మిస్టరీగానే మారింది. కాసేపు షకీల్ కుమారుడని, కాసేపు మీర్జా కుమారుడే ప్రమాదానికి కారణమంటున్నారు పోలీసులు. దీంతో బాధితులకు న్యాయం జరిగేనా అన్న ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి.ఈ ప్రమాదం జరిగినప్పటి నుంచి ఎమ్మెల్యే షకీల్ చేసిన కామెంట్స్ అనేక (మిగతా 2లో..)



# రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు ప్రారంభం

## దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు




వికారాబాద్ బ్యూరో 18 మార్చి ప్రజాపాలన :చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బ్లాక్ గ్రౌండులో కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొనుటకు బాలబాలికలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ క్రీడలు తక్కువ స్థలంలో ఎక్కువ ఆటలు ఆడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని అన్నారు. మహాభారతంలో కౌరవ పాండవులకు ఒక్కరే గురువు అతనే ద్రోణాచార్యుడు అని తెలిపారు. నేటి తల్లిదండ్రులు తమ పిల్లలను ఫారం కోళ్ళలాగా పెంచుతున్నారని దెప్పి పొడిచారు. ఉపాధ్యాయుడు ప్రత్యక్షంగా గానీ పరోక్షంగా గానీ క్రీడాభ్యాసాలలో భాగస్వామి కావాలన్నారు. కరోనాను తరిమికొట్టే పోపుగింజలు, గాయాలకు చికిత్స అందించే పసుపును వాడుతున్న దేశం మనదని వివరించారు. భారతదేశ క్రీడలు ప్రపంచ ప్రఖ్యాతి చెందుతున్నాయని వివరించారు. ప్రభుత్వ ఉద్యోగాలలో క్రీడలకు తగిన గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు. కబడ్డీ క్రీడలలో గెలుపోటములు ప్రాధాన్యతగా భావించరాదని వెల్లడించారు. నేటి తరం పిల్లలు సెల్ పోన్లు, టివీలకు అతుక్కపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి తరం విద్యార్థులు ఊబకాయంతో అనారోగ్య లక్షణాలతో ఆసుపత్రుల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇండోర్ గేమ్స్, అవుట్ డోర్ గేమ్స్ లలో ప్రతి విద్యార్థి ఆడాలని హితవు పలికారు. క్రీడలలో పాల్గొనడమే గెలుపుకు నాందిగా భావించాలని కోరారు. క్రీడలలో పాల్గొనడం వలన నాయకత్వ లక్షణాలు, టీమ్ స్పిరిట్, ఐకమత్యం, సమయస్ఫూర్తి సమిష్టి నిర్ణయాలు తీసుకోవడం వంటి లక్షణాలు అలవడుతాయని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, జడ్పి చైర్ పర్సన్ సునీతా మహేందర్ రెడ్డి, మాజీ మంత్రి బిజెపి నాయకులు ఆగమ చంద్రశేఖర్, మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్, బిజెపి జిల్లా అధ్యక్షుడు తొడిగల సదానంద్ రెడ్డి, రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు గడీల శ్రీకాంత్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కరంతోట్ రాఘవన్ నాయక్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ది లైట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు స్పాన్సర్ ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు తుప్ప ఆనంద్, వికారాబాద్ ఎంపిపి కామిడి చంద్రకళ, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు, కోచ్ లు, వివిధ జిల్లాల బాలబాలికలు పాల్గొన్నారు.

# 28న యాదాద్రిలో మహాకుంభ సంప్రోక్షణ..

(మొదటి పేజీ తరువాయి)

సంప్రోక్షణ చేపడతామని ఆమె శుక్రవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు. హహాకుంభ సంప్రోక్షణ అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. పూజల సమయంలో దర్శనానికి భక్తులను అనుమతించమన్నారు. సంప్రోక్షణ అనంతరం భక్తులకు దర్శనానికి అనుమతి ఇస్తామని పేర్కొన్నారు. ఈనెల 21వ తేదీ నుంచి యాదాద్రి ఆలయ ప్రాంగణంలో శ్రీ సుదర్శన నారసింహ యాగం నిర్వహణకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆమె చెప్పారు. ఉదయం 9 గంటలకు అంకురార్పణతో యాగం ప్రారంభమవుతుందని, ఆ రోజు నిత్యం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. సాయంత్రం 6 గంటల నుంచి 8.30 గంటల వరకు యాగాలు జరుగుతాయని చెప్పారు. యాగశాలల నిర్మాణం శనివారం పూర్తవుతుందని అన్నారు. వేద పండితులు, రాష్ట్రంలోని వివిధ దేవాలయాలకు చెందిన అర్చకులను సంప్రోక్షణ, ఇతర కార్యక్రమాలకు రప్పిస్తున్నామని వారంతా శనివారానికి చేరుకుంటారని పేర్కొన్నారు. వీరిని యాదాద్రికి తీసుకువచ్చేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు. జపాలు, పారాయణాలను నిర్వహించేందుకు ప్రధాన అర్చకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని ఆమె వెల్లడించారు. నారసింహ స్వామివారికి కైంకర్యాలు సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. అర్చకులు సూచించిన విధంగా అన్ని పూజా సామాన్లను కొనుగోలు చేశామని, పారాయణదారులను, వేద పారాయణదారులను, ఇతర ఆలయాల్లో పని చేస్తున్న అర్చక సిబ్బందిని డెప్యూటేషన్‌పై రప్పిస్తున్నామని ఈ మేరకు దేవాదాయ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారని ఈవో చెప్పారు. వీరికి వసతి, ఇతర సౌకర్యాలను తమ ఆలయం కల్పిస్తోందని దర్శనానికి వచ్చే భక్తులంతా మూలమంత్ర జపాలు, పారాయణం తదితర కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రధాన అర్చకులు ప్రణాళికలు సిద్ధం చేశారని చెప్పారు. మతపరమైన ఇబ్బందులు ఏవీ తలెత్తకుండా నారసింహుడికి అవసరమైన కైంకర్యాలన్నీ చేపడతారని చెప్పారు. బాలాలయంలో సుదర్శన హోమం, కళ్యాణం, ఆర్జిత సేవలు నిర్వహిస్తున్నందున స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులు పాతగుట్ట స్వయంభు ఆలయంలో చేసుకోవడానికి అనుమతిస్తామని చెప్పారు. ఈనెల 21వ తేదీనుంచి వచ్చే భక్తులు స్వామి వారిని, యాగాన్ని దర్శించుకునేందుకు వీలు కల్పిస్తామని చెప్పారు. యాగ కార్యక్రమానికి ప్రత్యేకంగా ఎవరిని ఆహ్వానించడం లేదని, ఇది భగవంతుడికి చేస్తున్న కార్యక్రమమైనందున ప్రత్యేక ఆహ్వానితులు ఎవరూ ఉండరని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఈనెల 28న జరిగే కార్యక్రమంలో పాల్గొంటారని ఆమె ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఎంత మంది భక్తులు వచ్చినా అన్నప్రసాదం అందించేందుకు దేవస్థానం సిద్ధంగా ఉందని చెప్పారు. ఆన్‌లైన్ ద్వారా భక్తులు టికెట్లు కొనుగోలు చేసి స్వామివారిని దర్శించుకోవచ్చని యాదాద్రి గుట్టపైన దర్శన టికెట్లు విక్రయించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని చెప్పారు. టికెట్ల కొనుగోలు జీయో ట్యాగింగ్ చేస్తున్నామని దీనివల్ల ఎంత మంది భక్తులు దేవుడిని దర్శించుకున్నది, వారి వివరాలు, చిరునామా వంటివి సునాయాసంగా తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. భక్తుల రాకపోకల కోసం రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 75 బస్సులను నడిపేందుకు సంసిద్ధత వ్యక్తం చేసిందని చెప్పారు. యాదాద్రి ఆలయ నిర్మాణంలో భూములు, స్థలాలు కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయంగా ప్రయోజనం కల్పించేందుకు సీఎం కేసీఆర్ ఐదుగురు సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేశారని ఈ కమిటీ ఇప్పటికే ఒక దఫా సమావేశమై చర్చించిందని త్వరలోనే విధి విధానాలు ఖరావుతాయని ఆమె చెప్పారు. స్థలాలు ఎవరికి ఇవ్వాలి, ఎలా ఇవ్వాలి అనే అంశాన్ని ఖరారు చేసేందుకు త్వరలోనే ఈ కమిటీ మరోమారు సమావేశమై నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు.

**ఆర్జిత సేవలు రద్దు**

సుదర్శన మహా యాగం సందర్భంగా బాలాలయంలో సుదర్శన హోమం, కల్యాణం, ఆర్జిత సేవలు నిలిపివేస్తున్నట్లు ఈవో గీతారెడ్డి పేర్కొన్నారు. భక్తులు పాతగుట్ట ఆలయంలో ఆర్జిత సేవలు నిర్వహించుకోవాలని.. ఈనెల 21 నుంచి యాగశాలలో స్వామివారి దర్శనానికి అనుమతి ఉంటుందని చెప్పారు. బాలాలయంలో స్వామివారి దర్శనాలను ఆపడం లేదని ఈనెల 27 వరకు యథావిధిగా దర్శనాలు కొనసాగుతాయని ఆమె చెప్పారు.

# ఎస్జీటీ పోస్టుకు బీఈడీ వాళ్లు అర్హులే..?

(మొదటి పేజీ తరువాయి)

పోస్టులతోపాటు ఎస్జీటీ పోస్టులకూ అర్హులు కానున్నారు. అయితే ఎన్సీటీఈ నిబంధనలు ప్రకారం ఒకటి నుంచి 5వ తరగతి వరకు బోధించేందుకు టీచర్‌గా ఎంపికయ్యే బీఎడ్ అభ్యర్థి తాను నియామకం అయిన తేదీ నుంచి రెండేళ్లలోపు తాము గుర్తించిన విద్యా సంస్థ నుంచి ఎలిమెంటరీ విద్య(బ్రిడ్జి కోర్సు)లో ఆరు నెలల కోర్సును పూర్తి చేయాలని ఎన్సీటీఈ నిబంధనలు చెప్తున్నాయి. ఈ క్రమంలో బీఈడీ అభ్యర్థులు ఎస్జీటీ పోస్టుకు అర్హులేనని తెలుస్తోంది.

ఎస్జీటీ పోస్టు మధ్య బీఎడ్, డీఎడ్ వివాదం

ప్రస్తుతం ఎస్జీటీ పోస్టులను బీఎడ్ అభ్యర్థులకు ఎలా కేటాయిస్తారనే చర్చ జరుగుతోంది. బీఎడ్‌లో చైల్డ్ సైకాలజీ లేదని, చిన్న పిల్లలకు బీఎడ్ అభ్యర్థులు బోధించేందుకు అర్హులు కాదనే వాదనను డీఎడ్ చేసే అభ్యర్థులు లేవనెత్తుతున్నారు. 1 నుంచి 5వ తరగతి వరకు బోధించే ఎస్జీటీ పోస్టుకు డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఎడ్) అభ్యర్థులే అర్హులంటూ 2008లో డీఎడ్ అభ్యర్థుల సంఘం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. 2010లో ఎస్జీటీ పోస్టులకు డీఎడ్ అభ్యర్థులే అర్హులని, బీఎడ్ అభ్యర్థులు అర్హులు కాదని సుప్రీంకోర్టు తీర్పులో పేర్కొంది. అలాగే 1 నుంచి 5వ తరగతి వరకు బోధించేందుకు బీఎడ్ వారు అర్హులు కాదని 2010 ఆగస్టు 23న ఎన్సీటీఈగెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. వారిని స్కూల్ అసిస్టెంట్ పోస్టులకే పరిమితం చేసింది. అయితే ఆ తర్వాత ఎస్జీటీ పోస్టుకు తమకూ అవకాశం ఇవ్వాలని బీఎడ్ అభ్యర్థులు ఎన్సీటీఈని, కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. దీంతో 50 శాతం మార్కులతో డిగ్రీ, బీఎడ్ పూర్తి చేసిన వారు 1 నుంచి 5వ తరగతి వరకు బోధించేందుకు అర్హులేనని 2018లో గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. ఎస్జీటీగా నియామకం అయిన రెండేళ్లలో ఎలిమెంటరీ విద్యలో 6 నెలల బ్రిడ్జి కోర్సును పూర్తి చేయాలనే నిబంధనను పెట్టింది.

తమకే అవకాశమివ్వాలి

బీఈడీ చేసిన వారు ఎస్జీటీ పోస్టులకు ఎలా అర్హులవుతారని డీఈడీ అభ్యర్థులు అంటున్నారు. తాజాగా వేయబోయే నోటిఫికేషన్‌లో ఎస్జీటీ పోస్టులను డీఎడ్ అభ్యర్థులతోనే నింపాలని కోరుతున్నారు. లేకపోతే సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు మేరకు మరోసారి కోర్టును ఆశ్రయించే ఆలోచనలో డీఎడ్ అభ్యర్థులు ఉన్నట్లుగా తెలుస్తోంది. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారమైతే ఎస్జీటీ పోస్టులను డీఎడ్ అభ్యర్థులతోనే నింపాల్సి ఉంటుందని రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం నాయకులు రామ్మోహన్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎస్జీటీ పోస్టులకు సరిపడా డీఎడ్ అభ్యర్థులు లేనప్పుడే బీఎడ్ అభ్యర్థులతో వాటిని నింపాలి. కానీ రాష్ట్రంలో లక్షన్నరకు పైగా డీఎడ్ అభ్యర్థులున్నారు.

# పార్స్ పీలేరు ఇంజనీరింగ్ విభాగానికి ప్రెసిడెంట్ గా యల్లమంద రామచంద్రయ్య




మార్చి, 17 ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) పీలేరు ఇంజనీరింగ్ విభాగానికి ప్రెసిడెంట్ గా యల్లమంద రామచంద్రయ్య నియమితులయ్యారు. ఈ మేరకు పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు బొప్పారబోయని చిన్న రెడ్డప్ప, యల్లమంద రామాచంద్రయ్య ను నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలొ రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలొ నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్భంగా ఆయన పేర్కొన్నారు. యల్లమంద రామాచంద్రయ్య నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు.

# పార్స్ గిద్ద సాయి కిరణ్ నిడదవోలు నియోజకవర్గం కార్యదర్శిగా, గుడిపాటి వేణుబాబు నియోజకవర్గం వైస్ ప్రెసిడెంట్ గా నియామకం



**గూడపాటి. వేణు బాబు నిడదవోలు నియోజకవర్గం వైస్ ప్రెసిడెంట్**



**గిద్ద సాయి కిరణ్ నిడదవోలు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి**

మార్చి, 18 ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి పార్స్ గిద్ద సాయి కిరణ్ నియోజకవర్గం కార్యదర్శి గా ,గుడిపాటి వేణుబాబు నిడదవోలు నియోజకవర్గం వైస్ ప్రెసిడెంట్ గా నియమితులు అయ్యారు. ఈ మేరకు పార్స్ స్టేట్ కోఆర్డినేటర్ మట్ట వీర బాబు గౌడ్,గిద్ద సాయి కిరణ్ నియోజకవర్గం కార్యదర్శి గా గుడిపాటి వేణుబాబు నిడదవోలు నియోజకవర్గం వైస్ ప్రెసిడెంట్ గా ను నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలొ రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలొ నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్భంగా ఆయన పేర్కొన్నారు. గిద్ద సాయి కిరణ్ ,గుడిపాటి వేణుబాబు పట్ల పలువురు బహుజనులు హర్షం వ్యక్తం చేసారు.

# పార్స్ తాడికొండ నియోజకవర్గ అధ్యక్షులు మరియమ్మను అభినందించిన పార్టీ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివభాగ్యరావు

తాడికొండ(ప్రజాపాలన ప్రతినిధి) :బహుజన రాజ్యాధికారం ఏకైక లక్ష్యంగా ముందుకెళ్తున్న పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) తాటికొండ నియోజకవర్గంలో మండలాల వారీగా తమ అనుబంధ సంఘాల కు నాయకుల నియామకాలు చేపట్టింది. ఈ సందర్భంగా తాటికొండ నియోజకవర్గ అధ్యక్షులు మరియమ్మ నూతనంగా నియమితులైన కమిటీ ల వివరాలు తెలిపారు.

వివరాలిలా ఉన్నాయి.

మందడం మహిళా సంఘాల అధ్యక్షురాలిగా బచ్చల బేబీ. తాటికొండ కార్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గా బచ్చల బాబు. గుంటూరు బిల్డింగ్ లేబర్ యూనియన్ ప్రెసిడెంట్ గా కట్టుబడి ప్రేమ్ సాగర్. ఐనవోలు మహిళా అసోసియేషన్ అధ్యక్షురాలు గా బచ్చల మరియమ్మ. సెక్రెటరీ గా పాలకాయల సైదులు. ఐనవోలు సావిత్రి భాయ్ పూలే అసోసియేషన్ ప్రెసిడెంట్ గా బచ్చల వెంకటేశ్వరమ్మ. గుంటూరు మహిళా సెక్షన్ ప్రెసిడెంట్ గా కట్టుబడి విజయ కుమారి. తుళ్లూరు బిజినెస్ బిల్డింగ్ లేబర్ యూనియన్ ప్రెసిడెంట్ బి.జయ రాజు.

రాజకీయ విభాగానికి సంబంధించి ...

తుళ్లూరు మండలపరిషత్ ప్రెసిడెంట్ గా గొనె యేసయ్య. సెక్రటరీ గా బి.నాగమ్మ. తాడికొండ మండలపరిషత్ ప్రెసిడెంట్ గా ఇమ్మడ్ల శెట్టి శివయ్య తదితరులు ఎన్నికయ్యారు. పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) కేంద్ర కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు నియమితులైన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికైన వారు తమతమ నియోజకవర్గంలో రాజకీయ అవగాహన ఉన్న నాయకులను మండలాలకు మరియు అనుబంధ సంఘాల అభివృద్ధి కి కృషి చేయాలని, బహుజనులను ఐక్యం చేస్తూ పార్స్ లో సభ్యులు గా చేర్పించాలని నియోజకవర్గంలో అన్ని మండలాలకు ZPTC, MPP, MPTCల కమిటీలను త్వరగా ఏర్పాటు చేయవలసిందిగా ఆయన కోరారు.

# వేగంగా మారుతున్న ... తెలంగాణ రాజకీయాలు..

(మొదటి పేజీ తరువాయి)

అభిమానాన్ని చూరగొనడమే కాకుండా ఎన్నికల్లో విజయం సాధించ వచ్చన్న ఫార్ములాను ఢిల్లీ, పంజాబ్ తర్వాత తెలంగాణలోను ఆచరించేందుకు, తద్వారా తెలంగాణలోను గణనీయంగా సీట్లు సాధించేందుకు ఆప్ పార్టీ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వ్యూహరచన చేస్తున్నట్లు కథనాలు మొదలయ్యాయి. పంజాబ్ ఫార్ములా తెలంగాణలో ఏమేరకు ఉపయోగపడుతుందో తెలియదు గానీ.. కేజ్రీవాల్ మాత్రం తెలంగాణ పర్యటనకు రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. తాజా సమాచారం మేరకు ఏప్రిల్ రెండోవారంలో కేజ్రీవాల్ తెలంగాణలో పాదయాత్రకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కేజ్రీవాల్ తెలంగాణలో పాదయాత్ర ప్రారంభిస్తారని విశ్వసనీయ సమాచారం. దాదాపు పదేళ్ళ క్రితం ఏర్పాటైన ఆమ్ ఆద్మీ పార్టీ తొలుత ఢిల్లీ అసెంబ్లీపైనే ఫోకస్ చేసింది. గత ఎన్నికల్లో ఢిల్లీలో కనీ వినీ ఎరుగని ఘన విజయం సాధించిన తర్వాత ఆమ్ ఆద్మీ పార్టీ ఇతర రాష్ట్రాలపై గురి పెట్టింది. పంజాబ్ రాష్ట్ర అసెంబ్లీకి 2017లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 20కి పైగా సీట్లు సాధించి ప్రధాన ప్రతిపక్షంగా ఎదిగింది. ఇటీవల అదే రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో ఏకంగా 92 సీట్లు గెలుచుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఢిల్లీ తర్వాత రెండో రాష్ట్రాన్ని కైవసం చేసుకుంది ఆమ్ ఆద్మీ పార్టీ. అయితే.. అదే తరుణంలో ఎన్నో ఆశలతో పోటీ చేసిన గోవా, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో మాత్రం పెద్దగా సత్తా చాటలేకపోయింది. ఢిల్లీకి ఉపాధి కోసం తరలి వచ్చే ఉత్తరాఖండ్ యువకులు.. దేశ రాజధానిలో తమ ప్రభుత్వ పనితీరుకు మెచ్చి దేవభూమిలోను గెలిపిస్తారని అధికారాన్ని కట్టబెడతారని ఆశించిన కేజ్రీవాల్‌కు మొండిచేయి చూపారు ఉత్తరాఖండ్ ఓటర్లు. అదేసమయంలో గోవాలో ఎన్నో ప్రజాకర్షక 'ఉచిత' పథకాలను ప్రకటించి మరి ఎన్నికల బరిలోకి దిగినా పెద్దగా ఫలితం లేకపోయింది. ఈ సంవత్సరాంతంలోనే గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల అసెంబ్లీలకు కూడా ఎన్నికల్లో జరగబోతున్నాయి. ఈ రెండు రాష్ట్రాల్లోను గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగేందుకు కేజ్రీవాల్ పార్టీ అన్ని రకాలుగా సిద్ధమైంది. ఈ నేపథ్యంలో తెలంగాణపై ఆప్ పార్టీ ఫోకస్ చేయడం చర్చనీయాంశంగా మారింది. తెలంగాణలో టీఆర్ఎస్ పార్టీ చాలా బలీయంగా కనిపిస్తోంది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో గెలుచుకున్న ఎమ్మెల్యేలను కాపాడుకోలేక చతికిలా పడిన కాంగ్రెస్ పార్టీ ఓ వైపు.. ఆనాటి ఎన్నికల్లో కేవలం ఒకే సీటును (గోషామహల్‌లో రాజాసింగ్) మాత్రమే గెలుచుకున్న బీజేపీ ఇంకోవైపు గులాబీ పార్టీకి సవాల్ విసురుతున్నాయి. వచ్చే ఎన్నికల్లో అధికార టీఆర్ఎస్ పార్టీని ఓడిస్తామంటూ తొడగొట్టి మరీ చెబుతున్నాయి. అయితే.. గత ఎన్నికల్లో ఒకే ఒక సీటును దక్కించుకున్న బీజేపీ.. ఆ తర్వాత దుబ్బాక, హుజూరాబాద్ ఉప ఎన్నికలో సత్తా చాటింది. ఉప ఎన్నికల్లో ఇద్దరు ఎమ్మెల్యేలను గెలిపించుకున్న బీజేపీ.. దూకుడు మీద కనిపిస్తోంది. 2024 సార్వత్రిక ఎన్నికలు ముందుకు జరిగే సంకేతాలను గుర్తించిన గులాబీ దళపతి.. గతంలో లాగానే ఇంకో ఆరో, ఎనిమిదో నెలల ముందుగానో అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికలకు వెళతారన్న ప్రచారం జోరుగా వినిపిస్తోంది. కొన్ని కథనాలు నిజమైతే తెలంగాణ అసెంబ్లీని 2022 నవంబర్ లేదా డిసెంబర్‌లోనే రద్దు చేస్తారని తెలుస్తోంది. అదే గనక జరిగితే 2023 నవంబర్ నెలలో జరగాల్సిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు 2023 ఫిబ్రవరి, మార్చి నెలల్లోనే జరిగే అవకాశాలున్నాయి. దానికి అనుగుణంగానే తెలంగాణలోని ప్రధాన రాజకీయ పార్టీలు వ్యూహాలకు పదును పెడుతున్నాయి. ప్రజల్లోకి వెళ్ళేందుకు ప్రణాళికాబద్ధంగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో పంజాబ్ రాష్ట్రంలో లభించిన ఊపును తెలంగాణకు విస్తరించాలని ఆమ్ ఆద్మీ పార్టీ భావిస్తున్నట్లు కథనాలు మొదలయ్యాయి. తాజా సమాచారం నిజమైతే ఏప్రిల్ 14వ తేదీన అరవింద్ కేజ్రీవాల్ పాదయాత్ర తెలంగాణలో ప్రారంభం కానున్నది. %ూూూ% సీనియర్ నేత సోమనాథ్ భారతిని తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జిగా కేజ్రీవాల్ ఇదివరకే నియమించారు. ఆయన ఆధ్వర్యంలో ఆప్ పార్టీ తెలంగాణలోని పలువురు రిటైర్డ్ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అవినీతి వ్యతిరేక ఉద్యమంలో చిరకాలంగా పని చేస్తున్న వారితో సంప్రదింపులు కొనసాగిస్తోంది. తొలుత ఏప్రిల్ 14వ తేదీన కేజ్రీవాల్ చేత పాదయాత్ర ప్రారంభింపజేసి.. ఆ తర్వాత రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో పాదయాత్రలు కొనసాగించాలన్నది ఆప్ నేతల వ్యూహంగా తెలుస్తోంది. ఇదే జరిగితే.. వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలతో పాటు ఆప్ బరిలో నిలిచి చతుర్ముఖ పోటీకి తెరలేపే పరిస్థితి కనిపిస్తోంది.

## నాగశ్రీ వైద్య ఖర్చులకు రూ 30 వేలు సాయం...



ఆలమూరు (ప్రజాపాలన ప్రతినిధి) : ఇటీవల అగ్నిప్రమాధానికి గురై చికిత్స పొందుతున్న చిన్నారిని ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్న దొమ్మేటి రామకృష్ణ కుటుంబాన్ని చోపెల్లలోని వారి స్వగృహంలో కలియుగ దానకర్ణుడుగా ప్రజాబిష్ట బిరుదాంకితులు, జిల్లా కమ్మ సంఘం డైరెక్టర్, మురళీకృష్ణ సంస్థల అధినేత, వంటిపల్లి పాపారావు సందర్శించి పరామర్శించారు. బాధిత చిన్నారి హరిత నాగశ్రీని ఓదార్చి గుండెలకు హత్తుకుని పసి వయసులో బిడ్డ అనుభవిస్తున్న బాధను చూసి ఆయన కణుగుడ్లు కన్నీటితో నిండిపోయాయి. భవిష్యత్ లో ఎప్పుడు అవసరం వచ్చినా నా ఇంటి తలుపులు తెరిచి వుంటాయని ఆయన భరోసా ఇచ్చారు. చిన్నారి వైద్య ఖర్చుల నిమిత్తం రూ 30 వేలు నగదును చిన్నారి హరిత తల్లిదండ్రులకు అందజేశారు. పాపారావు ఔదార్యంనికి రామకృష్ణ దంపతులు కన్నీటి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు.

## మంచి సామాజిక గిరిజన నాయకుడు నరసింహారావు ఇనకొల్లు పోలీసురావు



బాపట్ల ప్రజాపాలన ప్రతినిధి :మంచి సామాజిక గిరిజన సేవా నాయకుడు ఏక సిరి నరసింహారావు అని ఉపాధ్యాయులు ఇ,న కొల్లు పోలీసు రావు అన్నారు.శుక్రవారం స్థానిక ఎన్జీవో హెూంలో బాపట్ల నియోజకవర్గ అ గిరిజనుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో పోలీసు రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సేవ సంఘ అ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన నరసింహారావు ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో లో గిరిజన సేవ సంఘ నాయకులు ఇశ్రాయేలు. రాష్ట్ర బి సి సంఘ నాయకులు పుప్పాల మురళి. లాయర్ వినయ్ కుమార్ రెడ్డి. రాష్ట్ర దివ్యాంగుల అధ్యక్షులు రామయ్య . రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రతినిధి శ్రీనివాస రావు. స్థానిక గిరిజనులు, గిరిజన పెద్దలు తదితరులు పాల్గొన్నారు .

## నరసరావుపేట పట్టణంలో పలు ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి



నరసరావుపేట.మార్చి 18 ప్రజాపాలన ప్రతినిధి:నరసరావుపేట పట్టణంలోని నిఖిల్ హాస్పిటల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఎమ్ బేకేర్స్ అండ్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. వారి వ్యాపారం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రకాష్ నగర్ లో బస్ స్టాండ్ వెనక నూతనంగా ఏర్పాటు చేసిన దోస్తీ ఛాయ్ కేఫ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి వ్యాపారం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో జెడ్పీటీసీ చిట్టిబాబు , మార్కెట్ యార్డ్ చైర్మన్ హనీఫ్ , ఎంపిపి మూరబోయిన శ్రీనివాస రావు , షేక్ కార్పొరేషన్ ఛైర్మన్ ఖాజావలి మాస్టర్ , స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ చైర్మన్ సుజాతా పాల్ , వైసిపి సీనియర్ నాయకులు లాయర్ సత్య నారాయణ రెడ్డి , మాజీ కౌన్సిలర్లు మాగులూరి రమణా రెడ్డి , పాలపర్తి వెంకటేశ్వర్లు , కందుల యాజ్రా , వేముల శివ , మల్లెల అశోక్ , కారుమంచి మీరా వలి , గాబ్రియేల్ , తలారి నాని తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## నరసరావుపేట పట్టణ తెలుగు యువత అధ్యక్షులుగా షేక్ నాగూర్,ప్రధాన కార్యదర్శిగా వనమా పవన్



నరసరావుపేట.మార్చి 18 ,ప్రజాపాలన ప్రతినిధి :నరసరావుపేట పట్టణ తెలుగు యువత అధ్యక్షుడిగా నరసరావుపేట పట్టణానికి స్థానిక 08 వార్డ్ ఇస్లాంపేటకు చెందిన షేక్ నాగూర్,ప్రధాన కార్యదర్శిగా వనమా పవన్,ఉపాధ్యక్షులుగా స్వర్ణ నరేష్, గొల్లపల్లి సల్మాన్,తిరుమలశెట్టి రమేష్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా అలిసా,పోలూరి వెంకటేశ్వరావు,మొహ్మద్ షరీఫ్,గంగిరెడ్డి భార్గవ్ రెడ్డి(విన్నీ),గడ్డం సంజీవ్ రావు,కార్యదర్శులుగా కోడూరి శేషగిరి,తుంగల దుర్గారావు,షేక్ ఇర్షద్,షేక్ రహమాన్, కోశాధికారిగా ఐలవరపు విషువర్ధన్ నియమితులయ్యారు.వారి పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని నాగూర్ తెలిపారు.ఈ నియామకానికి కృషి చేసిన నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబును శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## వైసీపీ అరాచక పాలన పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత

### నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు



నరసరావుపేట.మార్చి 18, ప్రజాపాలన ప్రతినిధి :వైసిపి అరాచక పాలన పై తీవ్ర వ్యతిరేకత ఉందని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు అన్నారు. నరసరావుపేట పట్టణంలోని స్థానిక 18 వార్డ్ స్టేషన్ రోడ్,అరండల్ పేట పలు ప్రాంతాల్లో గురువారం రాత్రి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో డా.చదలవాడ దుకాణాదారులు,ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతి రాష్ట్ర ఏకైక రాజధాని అని ప్రజలు,కోర్టులు ఘోషిస్తున్నా ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. గొడ్డలి పోటును గుండెపోటు గా ప్రచారం చేసిన వైసిపి నాయకులు దేనికైనా సిద్ధపడతారని ప్రజలు చర్చించుకుంటున్నారన్నారు.ఒక్క ఛాన్స్ అని చెప్పి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చేకూరి వీరయ్య,మెదరమెట్ల శేషగిరి, కొర్నేపాటి సంజీవ్ రావు, న్యాయవాది లక్ష్మీనారాయణ, కొట్ట కిరణ్ , ఇకుర్తి వెంకటేశ్వర్లు, ,శ్రీలక్ష్మి మరియు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల భవిష్యతే జగనన్న లక్ష్యం ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు





కంచికచర్ల ఫిబ్రవరి 18(ప్రజాపాలన ప్రతినిధి) రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలన లో ప్రభుత్వ పాఠశాలలు రూపురేఖలు మారి కార్పొ రేట్ పాఠశాలల్లో కంటే మిన్నగా రూపుదిద్దుకుం టు న్నాయని స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహ న్ రావు పేర్కొన్నారు మండల పరిధిలోని పెండ్యాల గ్రామంలోని గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మనబడి నాడు – నేడు కార్యక్రమంలో భాగంగా ఒక కోటి నలభై తొమ్మిది లక్షల అంచనా విలువతో నూ తనంగా నిర్మిస్తున్న 12 అధనపు గదుల నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే మొండితోక స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన గావించారు ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మో హన్ రెడ్డి పరిపాలన లో ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మారి కార్పొరేట్ పాఠశాలలో కంటే భిన్నంగా రూపుదిద్దుకుంటున్నారు ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వా రికి ఉన్నత ప్రమాణాలతో కూడిన ఇంగ్లీష్ మీడియం విద్యను అందించడమే కాకుండా అమ్మ ఒడి పథకం కింద ప్రతి విద్యార్థి తల్లికి ప్రతి ఏటా 15 వేల రూపా యలు అందించడం జరుగుతుందన్నారు అంతేకా కుండా జగనన్న విద్య కానుక జగనన్న గోరుముద్ద ప థకాలతో విద్యార్థులకు నాణ్యమైన ఆరోగ్యవంతమై న పోషకాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం అం దిస్తూ విద్యార్థుల సంక్షేమం అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగనన్నకు రుణపడి ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ షేక్. బషీర్, జడ్పిటిసి స భ్యులు వేల్పుల. ప్రశాంతి, రమేష్, పరిటాల. రాము, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పాఠశాల ప్రధానో పా ధ్యాయుడు స్థానిక పార్టీ నాయకులు తదితరులు పా ల్గొన్నారు అనంతరం శంకుస్థాపన కార్యక్రమానికి వి చ్చేయుచున్న ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు గ్రామంలో భారీ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు.

## నరసరావుపేట జిల్లాను మహాకవి గుర్రం జాషువా జిల్లాగా నామకరణం చేయాలి: ఎమ్మార్పీఎస్



నరసరావుపేట.మార్చి 18. ప్రజాపాలన ప్రతినిధి :నరసరావుపేట జిల్లాను మహాకవి గుర్రం జాషువా జిల్లాగా నామకరణం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నరసరావుపేట జిల్లాను గుర్రం జాషువా జిల్లాగా ప్రకటించలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్ష నేటికీ 5 వ రోజుకు చేరుకున్నది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జిల్లాల్లో మహాకవి గుర్రం జాషువా పేరు పెట్టకపోవడం బాధాకరమని అన్నారు నరసరావుపేట జిల్లాను పల్నాడు జిల్లాగా పెట్టటం బాధాకరమని పల్నాడు జిల్లాను గుర్రం జాషువా జిల్లా గా పెట్టాలని కోరారు.ఈ దీక్ష లో మల్లవరపు బాబు మాదిగ. నియోజకవర్గ ఇంచార్జ్. నరసరావుపేట టౌన్ ఇంచార్జ్. గుండాల నగేష్ మాదిగ. రాయప్ప మాదిగ. సంపత్ మాదిగ.మల్లవరపు సైదులు మాదిగ. ఉదయగిరి పాల్ మాదిగ.మధు మాదిగ. అనిల్ మాదిగ. కిషోర్ మాదిగ. %దీజ% నాయుకుడు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లాది వాసు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలి

### జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు



మధిర : టిఆర్ఎస్ జిల్లా నాయకులు, కౌన్సిలర్, లైన్స్ క్లబ్ చైర్మన్ మల్లాది వాసు గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని, అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. మల్లాది వాసు సవిత గారి వివాహ వార్షికోత్సవం మరియు మల్లాది వాసు గారి జన్మదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కేక్ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీల నేతలు మిత్రులు పాల్గొన్నారు.

## వినుకొండ లో పిరమిడ్ ధ్యాన మందిర నిర్మాణం



వినుకొండ మార్చి 17(ప్రజాపాలన ప్రతినిధి) :అతి పురాతనమైన కొండ మెట్ల వద్ద వేచియున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానము నందు. దేవాలయ స్వామివారి సేవకులు జాజుల. మాల్యాద్రి ,ఆధ్వర్యంలో గుంటూరు జిల్లాలోని రెండవదిగా వినుకొండలో 54 సైజు పిరమిడ్ ధ్యాన మందిరం నిర్మిస్తున్నట్టు తెలిపారు. అలానే ఈరోజు ఆత్మజ్ఞాన సందేశం సమావేశము ఏర్పాటు జరిగింది. ఈ కార్యక్రమమునకు గుంటూరు జిల్లా పిరమిడ్ సొసైటీ అధ్యక్షులు వెలగపూడి లక్ష్మణరావు, ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ విచ్చేసిన ధ్యాన సేవకులచే పిరమిడ్ ధ్యానం సామూహికంగా చేయించారు. అదే విధంగా మరో ముఖ్య అతిథి మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాసులు, పాల్గొని ధ్యానం గురించి క్లుప్తంగా వివరించి మనిషి మానసికంగా దృఢంగా ఉండటానికి ఎంతో ఉపయోగపడుతుంది. అదేవిధంగా ఈ కార్యక్రమానికి నరసరావుపేట పిడుగురాళ్ల. కారంపూడి .మాచర్ల. వట్టిచెరుకూరు. చీరాల. పొన్నూరు. నుండి కూడా మహిళలు ధ్యాన మాస్టర్లు మూడు వందల మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కజ్జాయం. రామాంజనేయులు, బి. నరసింహం, గడ్డిపాటి. ఉపేంద్ర, త్యాగరాజు, కరీముల్లా, జాజుల. మల్లేశ్వరి, నాగలక్ష్మి, చెంచమ్మ, వర్మ, తదితరులు పాల్గొన్నారు .

## కమీషన్ల కోసమే రాష్ట్రంలో నాసిరకం మద్యం, నాటు సారాయి విక్రయాలను ప్రోత్సహిస్తున్నారు: రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు



కొత్తపేట (ప్రజాపాలన ప్రతినిధి) : మద్యం దుకాణాలను ప్రభుత్వమే నడుపుతూ ఊరూ పేరూ లేని తక్కువ ధర కలిగిన మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తూ మందు బాబులు జేబులు గుల్ల చేస్తూ జగన్మోహనరెడ్డి సొంత ఖజానాన్ని మాత్రం గంప గుత్తగా నింపు కుంటున్నారని సత్యానందరావు విమర్శించారు.నాసి రకం బ్రాండ్లు, నాటు సారా కారణంగా మందుబాబులు ఆరోగ్యం గుల్ల అవుతుందని, ఆడపడుచులు మంగళ సూత్రాలు తెగిపోతున్నాయని అన్నారు.. జగనన్న మద్యనిషేధం బూటక మన్నారు.టీడీపీ హయాంలో రూ.6 వేలు కోట్లు మద్యంపై ఆదాయం కాగా ఇపుడు రూ.16 వేలు కోట్లు అని మద్యంపై ఆదాయం పెంచుకోవడమే జగనన్న మద్య నిషేధమా అని బండారు దుయ్యబట్టారు.కల్తీ మద్యం , నాటు సారా కారణంగా జనం పిట్టల్లా రాలి పోతున్నారన్నారు.మద్యం పేరు చెప్పి కమీషన్లు కింద నెలకు .500 కోట్లు, సంవత్సరానికి రూ.6,000 కోట్లు, 5 ఏళ్ళలో రూ.30,000 కోట్లు దండు కోవడమే వైసీపీ నేత లక్ష్యమన్నారు.మద్యాన్ని ఆదాయ వనరుగా మార్చుకున్న వైసీపీ నేతలు రాష్ట్రంలో అక్రమ మద్యాన్ని ఏరులై పారిస్తున్నారన్నారు.జంగారెడ్డిగూడెంలో మరణాలు నాటుసారా కారణంగా అని లోకం కోడై కూస్తున్నా ప్రభుత్వం బుకాయిస్తుందని దుయ్యబట్టారు.. మృతులు కుటుంబాలకు ప్రభుత్వం రూ.25 లక్షల ఎక్సగ్రేషియా ఇవ్వాలని సత్యానందరావు డిమాండ్ చేశారు....


"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.
ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

1. డాక్టర్ కె వరప్రసాద్, రిటైర్డ్ ప్రిన్సిపల్, స్నేహ క్లబ్ గవర్నర్,బాపట్ల, Rs 1,000/-
2. మండే ప్రభాకర్ రావు, జడ్పీ స్కూల్ అసిస్టెంట్, బాపట్ల, Rs 1,000/-
3. గోగులమూడి మరియన్న, హైదరాబాద్ Rs 1,000/-
4. జి రవి, మౌలాలి, హైదరాబాద్ Rs 2,000/-
5. దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంథని నియోజక వర్గ శాసనసభ్యులు మరియు మాజీ మంత్రి (తండ్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ స్పీకర్ కీర్తిశేషులు శ్రీపాద రావు జ్ఞాపకార్థం) Rs 50,000/-

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9110795033

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 19, మార్చి 2022

## ‘ప్రజాబడ్జెట్’కు మరెంతో చేయాలి!

రాష్ట్ర ఆర్థికమంత్రి హరీష్ రావు బడ్జెట్ ప్రవేశపెడుతూ చేసిన ప్రసంగంలో బడ్జెట్ అంటే అంకెల సముదాయం కాదుబీ ప్రజల ఆశల ఆకాంక్షల వ్యక్తీకరణ అని పేర్కొన్నారు. కానీ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి ఫలాలు చివరి వ్యక్తి వరకూ చేరుతున్నాయా అనే అంశంపై సమగ్ర విశ్లేషణ చేసినప్పుడు అందుకు మరిన్ని చర్యలు అవసరమని తెలుస్తుంది. మున్ముందు బడ్జెట్ కూర్పుల్లో మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటే అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి ఫలాలను తీసుకొని వెళ్ళవచ్చు. ముందుగా పేదరికాన్ని పరిగణనలోకి తీసుకుంటే నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం రాష్ట్రంలో 13.74శాతం ప్రజలు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నారు. రంగరాజన్ కమిటీ సూచనల ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో రోజుకు రూ.32లోపు, పట్టణ ప్రాంతాల్లో రూ.33లోపు ఆదాయం ఉన్నవారిని పేదలుగా గుర్తిస్తున్నారు. అంటే రోజుకు ఆదాయం రూ.33 పైన ఉంటే వారు పేదల శ్రేణిలోకి రారన్నమాట! తెలంగాణ ప్రభుత్వం ఇటువంటి అవాస్తవిక, హాస్యాస్పద లెక్కల జోలికి వెళ్ళకుండా బడ్జెట్టును తయారుచేసుకొనివుంటే అది వాస్తవానికి దగ్గరగా ఉండేది. పేదరిక నిర్మూలనలో భాగంగా శ్రద్ధ పెట్టాల్సిన అంశాలు కొన్ని ఉన్నాయి: గ్రామీణ ఉపాధి హామీ పథకం పనిదినాలను 100 నుంచి 200రోజులకు పెంచాలి. పట్టణాల్లోని పేదల కోసం కూడా ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టాలి. రేషన్ కార్డులు అర్హులందరికీ ఇవ్వాలి. వృద్ధాప్య పెన్షన్లు, భార్యాభర్తలు ఇరువురికీ ఇవ్వాలి. ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్లను రెట్టింపు చేస్తే వృద్ధుల జీవితాలకు భరోసా ఉంటుంది. ప్రస్తుత బడ్జెట్‌లో వృద్ధాప్య పెన్షన్లకు రూ.11,728కోట్లు కేటాయించారు. భవిష్యత్తు బడ్జెట్లలో అయినా దీన్ని రెట్టింపు చేస్తే పేదరికం తగ్గింపులో గణనీయమైన ప్రగతి సాధించవచ్చు. వృద్ధాప్య పెన్షన్ పథకాన్ని మరో రకంగా మారిస్తే ఉభయతారకంగా ఉంటుంది. రాష్ట్రంలో ప్రస్తుతం కోటిమంది అసంఘటిత రంగ కార్మికులు ఉన్నారు. అందులో 50లక్షల మంది వ్యవసాయ కూలీలు, మిగిలిన 50లక్షల మందిలో భవన నిర్మాణ, బీడీ, చేనేత, ఫిషింగ్, గీత తదితర వృత్తులవారు ఉన్నారు. వీరుగాక కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ వర్కర్స్, హోమ్ గార్డులు, అంగన్‌వాడీ వర్కర్స్, విద్యావాలంటీర్స్, మిడ్ డే మీల్ వర్కర్స్, కాంట్రాక్టు లెక్చరర్స్, టీచర్స్, హమాలీ, వీధి వ్యాపారులు, ఆటోలు క్యాబ్స్ నడిపేవారు... ఇలా మరో 50లక్షలమంది ఉంటారు. వీరందరికీ ప్రభుత్వ ఉద్యోగుల్లాగానే ప్రావిడెంటు ఫండ్‌ను ప్రభుత్వంగాని, వారి యజమాన్యాలుగాని సమకూర్చినట్లయితే 61ఏళ్ల తర్వాత వారికి కూడా, వారికి వచ్చే వేతనాన్ని బట్టి నెలకు బతికున్నంత వరకు రూ.10వేలకు పైగా పెన్షన్ లభిస్తుంది. పెన్షన్ సౌకర్యం పొందినవారికి వృద్ధాప్య పెన్షన్ అవసరం ఉండదు.

ఇప్పటివరకు రైతాంగానికి, ఇక నుంచి చేనేత వర్గానికి 57ఏళ్ల లోపు వయస్సున్నవారికి రూ.5లక్షల జీవిత బీమా కల్పిస్తున్నారు. భవన నిర్మాణ కార్మికులకు రూ.6లక్షల ప్రమాద బీమా ఇస్తున్నారు. ఇదే నమూనాలో మొత్తం రాష్ట్రంలోని 1.5కోట్ల అసంఘటిత కార్మికులు, వ్యవసాయ కార్మికులు, స్కీమ్ వర్కర్స్‌కు గ్రూప్ ఇన్సూరెన్సు కింద ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి రూ.5లక్షల బీమా పథకాన్ని వర్తింపచేయవచ్చును. ప్రీమియంకు ప్రభుత్వానికి నిధులు పెద్దగా అవసరపడవు.

మన వ్యవస్థలో పేదరికానికి ప్రధాన కారణం విద్యా, వైద్యం వంటి అంశాలు. ఆరోగ్యశాఖకు తాజా బడ్జెట్టులో రూ.11.237కోట్లు కేటాయించారు. ప్రభుత్వం ఎన్ని సౌకర్యాలు కల్పించినా ప్రభుత్వ వైద్యరంగ ప్రమాణాలు, నిర్వహణ సామర్థ్యం పెరగటం ముఖ్యం. ఆరోగ్యశ్రీలో భాగంగా ప్రస్తుతం ఒక్కో కుటుంబానికి గరిష్ఠ పరిమితిని రూ.2లక్షల నుంచి రూ.5లక్షలకు పెంచడం శుభపరిణామమే. కానీ ఆరోగ్యశ్రీ కార్డు ఉన్నవారికి ప్రాణాంతకమైన జబ్బు ఉన్నప్పుడు పూర్తి ఖర్చులను ప్రభుత్వమే భరిస్తే పేదవారికి కొండంత భరోసా లభిస్తుంది. విద్యారంగంలో ‘మన ఊరుమన బడి’ కింద రూ.7,289కోట్లు కేటాయించి మూడేళ్లల్లో ఖర్చు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్ర బడ్జెట్‌లో విద్యాశాఖకు 20శాతం ఉండాలనే సాధారణ డిమాండు ఉన్నప్పటికి 6.2శాతం మాత్రమే కేటాయించారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు రావాలంటే 12వ తరగతి వరకు కామన్ విద్యావిధానం ప్రవేశపెట్టాలి. 12వ తరగతి వరకు ప్రతి ఒక్కరికి ఉచిత విద్యా సౌకర్యం కల్పించాలి. వ్యవసాయ, ఉద్యాన, మార్కెటింగ్ శాఖల కింద ప్రస్తుత బడ్జెట్‌లో రూ.24,254కోట్లు కేటాయించారు. ఇందులో రైతుబంధు పథకానికి రూ.14,800కోట్లు, రైతు బీమాకు రూ.1,466కోట్లు కేటాయించారు. రైతుబంధు పథకం నుంచి భూస్వాములను, రియల్ ఎస్టేట్ వ్యాపారులను మినహాయించాలి. పంటల బీమా పథకం అత్యంత లోపభూయిష్టంగా ఉన్నది. ఈ పథకం రైతుల ప్రయోజనాలను కాపాడేవిధంగా ఇన్సూరెన్సు కంపెనీలతో మాట్లాడి నియమ నిబంధనలు మార్చాలి. కేంద్రం నూతన వ్యవసాయ చట్టాల నేపథ్యంలో రైతుల పంటల కొనుగోలు బాధ్యతను పూర్తిగా వదిలివేసింది. ఆ ప్రభావం రాష్ట్ర ప్రభుత్వంపై పడినట్లుగా ఉన్నది. అందువల్లనే ‘మార్కెట్ జోక్య నిధి’కి గత బడ్జెట్‌లో రూ.500కోట్లు ఇవ్వగా ఈ ఏడాది రూ.100కోట్లు మాత్రమే కేటాయించారు. రాష్ట్రంలో దాదాపు 18లక్షలమంది కౌలురైతులకు రైతు బీమా, రైతు బంధు, ఋణాలు లేవు. దాదాపు 1.25కోట్ల ఎకరాల భూమిని సాగుచేస్తున్న కౌలు రైతులకు న్యాయం చేయకపోతే రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతమే. ముఖ్యమంత్రి 91వేల ఉద్యోగాల భర్తీని, క్రమబద్ధీకరణను ప్రకటించటం ఊరటనిచ్చే విషయం. కానీ ఇంకా సుమారు 20లక్షల మంది చదువుకున్న నిరుద్యోగులు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. వారికి స్కిల్ డెవలప్మెంటు కోర్సుల్లో శిక్షణ ఇప్పించి ప్రైవేటు, ప్రభుత్వ సంస్థల్లో నియామకాలు జరిగేలా ప్రభుత్వమే అన్ని చర్యలు తీసుకోవాలి. అప్పటివరకు నిరుద్యోగభృతి రూ.3,016కు బదులు రూ.5వేలకు పెంచి చెల్లించాలి. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో 3శాతం మంది ప్రజలకు స్వంత ఇళ్లు లేవు. గతంలో వాగ్దానం చేసిన విధంగా స్వంత జాగాలో ఇళ్ల నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలి. స్వంత స్థలం లేనివారికి ప్రభుత్వమే గతంలోలాగా భూముల్ని కొని ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలి. రాష్ట్రంలో దళితబంధు పథకానికి 13లక్షల కుటుంబాలకు అర్హత ఉంది. అదేవిధంగా మైనార్టీలు, గిరిజనుల్లో వేలాది నిరుపేద కుటుంబాలు ఉన్నాయి. ప్రభుత్వం గతంలో ప్రకటించిన దళితులకు మూడెకరాల భూమి పథకం నీరుగారిపోయింది. దానిని దృష్టిలోపెట్టుకొని దళితబంధులాగానే ఆయా వర్గాల్లోని నిరుపేదలకు ప్రత్యక్షంగా ఆర్థిక సాయాన్ని అందించాలి. ఈ విధంగా అన్ని వర్గాలవారికి, చివరి వ్యక్తి వరకు, ప్రయోజనం చేకూరాలంటే భారీ నిధులు కావాలి. రాష్ట్రం కొత్తగా చేయబోయే రూ.59వేల కోట్ల ఋణంతో కలిపితే మొత్తం అప్పు రూ.3.29లక్షల కోట్లు. రాష్ట్ర ప్రభుత్వ పూచీకత్తుల ఋణాలతో కలిపి రాష్ట్ర ఋణం మొత్తం దాదాపు రూ.4.75లక్షల కోట్లు అవుతుంది. ఈ స్థితిలో నిధుల సాధన కోసం కేంద్రంపై ఒత్తిడి, కేంద్రం ద్వారా సంపద పన్ను, స్వచ్ఛంద సంస్థలు, దాతల సహకారం తదితర అదనపు వనరుల సమీకరణ, ఆదాయం పెంపుదలకు మార్గాలపై వివిధ వర్గాల ఆర్థికవేత్తలతో చర్చించి సరైన దిశగా నడవాల్సి ఉంటుంది.

# ‘సాగు ఉద్యమం’ సత్తా చూపింది




ఎన్నికలు జరిగాయి. ఫలితాలు వెలువడ్డాయి. అంచనాలు తలకిందులయ్యాయి. అయితే విజేత చెప్పిందే సత్యమా? తప్పుడు కథనాలను ఎండగట్టవలసిన సమయమిది. ఇటీవల ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు తొలి సరళి తెలిసీ తెలియడంతోనే రైతుల ఉద్యమంపై అపనిందలతో దుమ్మెత్తిపోయడం ప్రారంభమయింది. అసలు ఆ ఆందోళనను ఏ మాత్రం సహించలేకపోయిన వారికి ‘మేం చెప్పలేదూ, రైతులు ఇటువంటి వ్యవహారాలను పట్టించుకోనే పట్టించుకోరని’ అంటూ ఒకింత విజయ దర్పం ప్రకటించేందుకు అవకాశం లభించింది. ‘ఉత్తర్‌ప్రదేశ్, పంజాబ్, ఉత్తరాఖండ్‌లో రైతు ఉద్యమ ప్రభావం ఏమాత్రం లేదని’ స్వామి భక్తి పరాయణులు కరాఖండీగా చెప్పడం ప్రారంభించారు. ‘నిశ్చింతగా ఉండవచ్చు, కిసాన్‌ల కోపతాపాల గురించి ఎవరూ కలవరపడవలసిన అవసరం లేదు’ అన్నదే గెలిచిన వారి ఆత్మసంతృప్తిలోని అంతర్భావం. ఆ అంతస్సూచనను నిరూపించేందుకు అన్ని రకాల వాస్తవాలను ఎత్తి చూపారు. కొత్త సాగుచట్టాల వ్యతిరేక ఉద్యమం ఎక్కడ నుంచి ప్రభవించిందో అక్కడి రైతులే దాన్ని పూర్తిగా విస్మరించారనేందుకు బల్బీర్ సింగ్ రాజేవాల్ తదితర పంజాబీ రైతు నేతల ఆధ్వర్యంలోని సంయుక్త్ సమాజ్ మోర్చా ఘోర పరాజయమే ఒక గట్టి నిదర్శనమని నొక్కి చెప్పారు. సరే, మీడియా మేధావుల విమర్శలకు ప్రాతిపదిక ఏమిటో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఉత్తర్‌ప్రదేశ్‌లో బీజేపీ ఘన విజయం తరువాత కూడా రైతు ఉద్యమం గురించి తలబద్దలు కొట్టుకోవడమెందుకు అని వారు ప్రశ్నిస్తున్నారు. లఖింపూర్ ఖేరీలో బీజేపీ అభ్యర్థి విజయం రైతాంగ పోరాట నిరర్థకతకు అద్దం పట్టిందని వారు విశ్వసిస్తున్నారు. భారతీయ కిసాన్ యూనియన్ ప్రభవించిన ప్రాంతంలోనే బీజేపీ విజయం సాధించిందని, జాట్‌లు అధికార పార్టీ పక్షానే ఉన్నారని రుజువు చేసేందుకు ఎన్నికల తొలివిడత పోలింగ్ భోగట్టాను ఉదహరిస్తున్నారు. రాకేశ్ తికాయిత్ సొంత పోలింగ్ బూత్‌లోనే రాష్ట్రీయ లోక్‌దళ్ కంటే బీజేపీయే ఎక్కువ ఓట్లు సాధించుకున్నదని కూడా మరీ మరీ చెప్పుతున్నారు. తప్పుడు కథనాలనేవి భ్రమలు, అర్ధ సత్యాలు, కృత్రిమ కల్పనల మిశ్రమమే కదా. రైతుల ఉద్యమంపై విమర్శలూ, ఖండనలూ అందుకు మినహాయింపేమీ కాదు. అయితే ఎన్నికల ఫలితాల తీరుతెన్నులపై ఇప్పుడు మనకు సమగ్ర, విశ్వసనీయ సమాచారం అందుబాటులో ఉంది. ఐదు రాష్ట్రాల ఫలితాలపై లోక్‌నీతి–సిఎస్‌డిఎస్ సమగ్ర విశ్లేషణను ‘ది హిందూ’ మనకు అందుబాటులో ఉంచింది. మూడు సాగు చట్టాల వ్యతిరేక ఉద్యమం పట్ల రైతులు ఎలా ప్రతిస్పందించిందీ, వారు తమ ఓటు హక్కును వినియోగించుకున్న తీరు తెన్నులపై ఆ ఆందోళన చూపిన ప్రభావమేమిటో ఆ విశ్లేషణ స్పష్టంగా విపులీకరించింది. దాని వెలుగులో రైతుల ఉద్యమంపై వెల్లువెత్తిన అపనిందలలోని నిజానిజాలను తర్కిద్దాం. భారతీయ జనతా పార్టీని పరాజయం పాలు చేయడంలో రైతుల ఉద్యమం తనకు తానుగా సఫలం కాలేకపోయిందన్నది మొదటి వాదన. బీజేపీ అధికారంలోకి వచ్చిన నాలుగు రాష్ట్రాలలో ప్రజల తీర్పుకు సంబంధించి ఇది సహేతుకమైన అభిప్రాయమే. దీనికి ఆశ్చర్యపోవలసిన అవసరం లేదు. వాస్తవమేమిటంటే ఏ ఉద్యమమూ తనకు తానుగా ఎన్నికల ఫలితాలను నిర్ణయించలేదు. ఉద్యమాలు రంగాన్ని మాత్రమే సంసిద్ధం చేస్తాయి. ప్రజల మొగ్గు నిర్దిష్టంగా ఉండేలా చేయగలుగుతాయి. ప్రజల మనో భావాలను ఓట్లుగా మార్చుకోవలసింది అంతిమంగా రాజకీయ పక్షాలు మాత్రమే. రైతుల ఉద్యమం తన సొంతంగా బీజేపీని ఓడించలేదు. అది దాని పరిధికి మించిన పని. కనుక అధికార పక్షం పరాజయానికి అది హామీ పడలేదు. అయితే రైతులపైన, ఎన్నికలలో ఎవరికి ఓటు వేయాలనే విషయమై వారి నిర్ణయాల మీద రైతుల ఉద్యమం ప్రభావం లేదని చెప్పడమనేది పూర్తిగా భిన్నమైన విషయం. రైతుల ఉద్యమానికి ప్రజామోదం లేదనడం మరీ ఘోరమైన దుష్ప్రచారం. నిజానికి దాని ప్రభావం పరిమితంగా కాదు, అపరిమితంగా ఉంది. ఇదొక తిరుగులేని వాస్తవం. పంజాబ్‌నే తీసుకోండి. రైతుల ఉద్యమం పంజాబ్‌లో ప్రతి ఒక్కరినీ ప్రభావితం చేసిందని ఆ రాష్ట్ర రాజకీయాల గురించి ఏమాత్రం తెలిసిన వారెవరైనా సరే స్పష్టంగా చెబుతారు. రాజకీయాలలో నిలబడాలంటే రైతుల డిమాండ్లకు మద్దతు ఇచ్చి తీరాల్సిందే. మరో ఆలోచనకు ఆస్కారం లేదు. ప్రతిపక్షాలే (ఆమ్ ఆద్మీ పార్టీ, శిరోమణి అకాలీదళ్) కాదు, అధికార పార్టీ (కాంగ్రెస్) కూడా రైతుల ఉద్యమానికి మద్దతు నిచ్చింది. గెలిచిన వారేకాదు, ఓడిపోయిన వారు కూడా ఆ ఉద్యమానికి బాసటగా నిలబడ్డారు. పంజాబీ ఓటర్లలో 84 శాతం మంది రైతుల ఉద్యమాన్ని సమర్థించారని లోక్‌నీతి–సిఎస్‌డిఎస్ సర్వే ధ్రువీకరించింది. ఆ ఉద్యమాన్ని వ్యతిరేకించిన బీజేపీ ఆ పాంచాళ భూమిలో పత్తా లేకుండా పోయింది. పంజాబీ రైతు నేతలు బల్బీర్‌సింగ్ రాజేవాల్ నేతృత్వంలోని సంయుక్త్ సమాజ్ మోర్చా, గుర్నామ్ సింగ్ ఛదూని సారథ్యంలోని సంయుక్త్ సంఘర్ష్ పార్టీ విషయానికి వస్తే అసలు ఆ పార్టీలు రైతుల ఉద్యమానికి బలం సమకూర్చాయనడం పూర్తిగా తప్పుడు అభిప్రాయం. ఈ పార్టీలు ఆవిర్భవించిన రోజునే వాటితో ఉద్యమానికి ఎలాంటి సంబంధం లేదని సంయుక్త కిసాన్ మోర్చా (ఉద్యమంలో పాల్గొన్న సకల రైతు సంఘాల సంయుక్త వేదిక) స్పష్టంగా ప్రకటించింది. ఆ పార్టీల నేతలను మోర్చా నుంచి బహిష్కరించడం జరిగింది. చెప్పవలసిన మరో వాస్తవమేమిటంటే పంజాబ్‌లోని చెప్పుకోదగ్గ ఏ రైతు సంఘమూ ఈ కొత్త రాజకీయ పార్టీలకు మద్దతునివ్వలేదు. తొలిదశలో ఇచ్చిన వారు కూడా అంతిమంగా తమ మద్దతును ఉపసంహరించుకున్నారు. ఆ పార్టీలకు ఎటువంటి గతి పడుతుందని అందరూ భావించారో సరిగ్గా అదే గతి వాటికి పట్టింది. సరే, ఉత్తర్‌ప్రదేశ్ విషయానికి వద్దాం. ఈ రాష్ట్రంలో బీజేపీ ఘన విజయం రైతుల ఉద్యమానికి ఎదురు దెబ్బే, సందేహం లేదు. ఎన్నికలలో రైతు వ్యతిరేక బీజేపీని ‘శిక్షించాలని’ సంయుక్త కిసాన్ మోర్చా యూపీ ఓటర్లకు పిలుపు నిచ్చింది. ఈ రాష్ట్రంలోని రైతులు అందరూ ఆ పిలుపునకు సానుకూలంగా ప్రతి స్పందించి ఉన్నట్టయితే బీజేపీ మళ్లీ అధికారానికి వచ్చి ఉండేదే కాదు. అది వైఫల్యమైతే రైతుల ఉద్యమం విఫలమయినట్టే. అయితే ఆ ఉద్యమం అసలు ఎలాంటి ప్రభావం చూపలేదా? లోక్‌నీతి– సిఎస్‌డిఎస్ సర్వే ప్రకారం 49 శాతం మంది ఓటర్లు రైతుల ఉద్యమాన్ని సమర్థించగా కేవలం 22 శాతం మంది మాత్రమే వ్యతిరేకించారు. మూడు సాగుచట్టాలను ఉపసంహరించుకుంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీసుకున్న నిర్ణయాన్ని 46 శాతం మంది ఓటర్లు బలపరచగా కేవలం 11 శాతం మంది వ్యతిరేకించారు. (మోదీ నిర్ణయాన్ని రైతులలో 54 శాతం మంది ఆమోదించగా 11 శాతం మంది వ్యతిరేకించారు). ఎవరికి ఓటు వేయాలనే విషయమై సామాన్య ఓటర్ల, రైతుల నిర్ణయాలను ఆ ఉద్యమం ప్రభావితం చేయలేదా? తమ ఓటింగ్ నిర్ణయాలను రైతుల ఉద్యమం ప్రభావితం చేసిందని 55 శాతం మంది రైతులు వెల్లడించారు. ఈ ప్రభావిత రైతులలో అత్యధికులు సమాజ్‌వాది పార్టీ–రాష్ట్రీయ లోక్‌దళ్ కూటమికే ఓటు వేశారు. ఉత్తరాఖండ్‌లోని తెరాయి ప్రాంతంలో కూడా రైతుల ఉద్యమానికి మంచి మద్దతు లభించిందని లోక్‌నీతి– సిఎస్‌డిఎస్ సర్వే స్పష్టంగా వెల్లడించింది. ఎన్నికలపై రైతుల ఉద్యమ ప్రభావం లేదన్నది పూర్తిగా అసత్య ప్రచారమే అనడంలో సందేహం లేదు. మరి లఖింపూర్ ఖేరీ హత్యాకాండ విషయమేమిటి? ఆ ప్రాంతంలో ఎన్నికల ఫలితం ఆధారంగా ఆ ఘోర ఘటన ప్రభావాన్ని అంచనా వేయడం సరికాదు. ఎందుకంటే ఆ ప్రాంతం రైతుల ఉద్యమానికి బలమైన కేంద్రం కానే కాదు. 2017లో మధ్యప్రదేశ్‌లోని మాంద్‌సార్ నియోజకవర్గంలో ఆందోళన చేస్తున్న రైతులపై పోలీసులు కాల్పులు జరపగా పలువురు మరణించారు. అయితే 2018లో మధ్య ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో పోలీసు ఘాతుకం చోటుచేసుకున్న మాంద్‌సార్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థే విజయం సాధించాడు. ఇది విస్మరించరాని వాస్తవం. లఖింపూర్ కిరాతక ఘటన తమ ఓటింగ్ నిర్ణయాన్ని ప్రభావితం చేసిందని 48 శాతం మంది ఓటర్లు చెప్పినట్టు లోక్‌నీతి సర్వే వెల్లడించింది. పశ్చిమ ఉత్తర్‌ప్రదేశ్‌లో బీజేపీ విజయం, యూపీలోని మిగతా ప్రాంతాలలో ఆ పార్టీ సాధించిన విజయాలకు భిన్నమైనదీ కాదు, మెరుగైనదీ కాదు. ఏమైనా రైతుల ఉద్యమం ప్రభావం బలంగా ఉన్న ప్రాంతాలలో బీజేపీకి మద్దతు పడిపోయింది. ముజాఫర్‌నగర్, మీరట్, షామ్లి, భాగ్‌పట్ జిల్లాలలోని 19 నియోజకవర్గాలలో పదమూడింటిలో బీజేపీ ఓడిపోయింది. జాట్‌ల ఓట్లు బీజేపీ, ఎస్‌పి–ఆర్‌ఎల్‌డి కూటమి మధ్య ఇంచు మించు సమస్థాయిలో చీలిపోయాయి. అయితే 2013లో ముజాఫర్‌పూర్ మతతత్వ అల్లర్ల నాటి నుంచి పశ్చిమ యూపీలో బీజేపీ చెలాయిస్తున్న గుత్తాధిపత్యాన్ని ఆ ఓట్ల చీలిక దెబ్బ కొట్టిందన్నది గమనార్హమైన వాస్తవం. ఇక ఇప్పుడు రాకేశ్ తికాయిత్ సొంత పోలింగ్ బూత్ విషయాన్ని చూద్దాం. ఆ బూత్‌లో రాష్ట్రీయ లోక్‌దళ్ అభ్యర్థికి 521 ఓట్లు రాగా బీజేపీ అభ్యర్థికి 162 ఓట్లు మాత్రమే వచ్చాయి. వాస్తవం ఇది కాగా ప్రధాన స్రవంతి మీడియా సైతం నిజానిజాలను సరిచూచుకోకుండా అధికార పార్టీ అనుకూల వాదనలు చేయడమేమిటి? చరిత్రాత్మక రైతుల ఉద్యమం ఎన్నికల రాజకీయాల ప్రాతిపదికలను పునర్ నిర్వచించింది. అది, ఎన్నికల నిర్దిష్ట ఫలితాలను నిర్ణయించలేదు. ఒక రాజకీయ పార్టీకి అనుకూలంగా జాగరూకతతో ప్రయత్నించనిదే నిర్దిష్ట ఫలితాలను సాధించడం అసంభవం. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలనే టెస్ట్ మ్యాచ్‌లో రైతు సంఘాలు బౌలర్లు కావు, బ్యాట్స్‌మెన్ కూడా కావు. ఆటకు సరైన రంగాన్ని మాత్రమే సిద్ధం చేశాయి. బ్యాటింగ్ చేసే జట్టుకు పరిస్థితులను క్లిష్టం చేశాయి. అయితే వికెట్లు తీసుకోవలసింది ప్రతిపక్షాలకు చెందిన బౌలర్లు మాత్రమే. వారు విఫలమయ్యారు. లఖింపూర్ ఖేరీ నుంచి పంజాబ్ దాకా కొత్త సాగు చట్టాలపై రైతుల నిరసనల తాకిడి ఎన్నికలపై ఉన్నదనేది నిరాకరించలేని సత్యం.

# యుద్ధం ముగిశాక...

పొగ నింపుకున్న ప్రకృతి మధ్యలో
కొన ప్రాణంతో కొన్ని చెట్లు విగత జీవులై
ఒకే వేరుపై నిలబడి వుంటాయి
సరిహద్దులన్నీ సద్దుమణిగిన మౌనంలా
కాలిన బూడిదను పరుచుకుని
శ్వాసను కదిలిస్తుంటాయి
చిరిగిన మసిగుడ్డల గుడారాల కింద
కొన్ని జ్ఞాపకాలు మాడిపోయి కనిపిస్తాయి
ఫిరంగి గుండ్ల ఆనవాళ్ళు అక్కడక్కడ
కొన్ని అవయవాలపై నల్ల మచ్చలుగా
కమిలిపోయి కనబడతాయి
యుద్ధ తరంగాలు వాతావరణమంతా
నిండా కప్పుకుపోయి గగుర్పొడిచేలా
మనసును కదిలిస్తుంటాయి
పచ్చికబయలన్నీ బొగ్గుల్ని పోగు చేసుకుని
పచ్చదనానికి స్వస్తి పలికి
కళను వెలేసి వెలవెలబోయి కనిపిస్తాయి
రంగుల్ని నింపుకున్న పుర మేడలన్నీ
తలలు చిట్లిపోయిన పగుళ్ల మధ్య
బిక్కు బిక్కుమంటూ నిలుచుకొనుంటాయి
యుద్ధం తరువాయి మొత్తం
ఆర్థిక తూటాల సంక్షోభాల ధాటికి
వ్యవస్థ మొత్తం బీటలువారి కనిపిస్తుంది
కొన్ని సామాన్య దేహాలు కాలిన పైకప్పుల
కింద
ఊపిరి పిడికిల్లో పట్టుకుని
ఆశగా ఎదురు చూస్తూ గడుపుతుంటాయి
కరిగిపోయిన కొవ్వొత్తుల్లా
నలిగిపోయిన కొన్ని బతుకులు
మగ్గిపోయి మరుగున దాగుంటాయి
ఆకలిదే పైచేయిగా విజృంభించిన
తరుణంలో
కొన్ని ప్రాణాలు నిలకడ కోల్పోయి
ఎముకల గూడులో తొంగుంటాయి



యుద్ధం తరువాత
కొన్ని చెదిరిపోయిన దృశ్యాలు
చరిత్రగా పరిణమిస్తాయి.

– నరెద్దుల రాజారెడ్డి
సెల్ : 9666016636

# రంగుల కేళి... హెూలీ



వికారాబాద్ బ్యూరో 18 మార్చి ప్రజాపాలన : వసంత రుతు శోభకు వర్ణమయంగా, సౌందర్యయుతంగా స్వాగతం పలికే రంగుల పండుగ- హెూలీ! శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆధ్వర్యంలో పలు వార్డులలో తిరుగుతూ హెూలీ సంబరాలలో పాల్గొన్నారు. మున్సిపల్ లోని వార్డు ప్రజలలో పండుగ వాతావరణాన్ని కలిగించేందుకు డప్పు వాయిస్తూ హెూలీ సంబరాల్లో తాను ఒకడిగా నృత్యం చేశారు. వసంత సౌకుమార్యాన్ని రంగుల హెయలతో, ఆనందార్ణవంగా ఈ పర్వం ప్రతిఫలింపజేస్తుంది. ప్రకృతిలో వ్యక్తమయ్యే నవచైతన్యానికి సంకేతంగా ఫాల్గుణ పౌర్ణమినాడు రంగుల్ని చిలకరించుకుంటారని లింగపురాణం ప్రస్తావించింది. ఫాల్గుణ పౌర్ణమికి అటుఇటుగా, ప్రపంచవ్యాప్తంగా ప్రకృతి సంబంధితమైన వేడుకల్ని నిర్వహించుకునే సంప్రదాయం ఉంది. సామాజిక సమైక్యతను, సమష్టి భావనను ఈ పండుగ వ్యక్తీకరిస్తుంది. ఫాల్గుణ, చైత్రమాసాల సంధికాలంలో జరుపుకొనే ఈ పండుగ విశేషాలను భవిష్య, నారద పురాణాలతో పాటు గాథా సప్తశతి, మాళవికాగ్నిమిత్రం, నాగావళి వంటి గ్రంథాలు పేర్కొన్నాయి. వసంతోత్సవం, మధూత్సవం, మదనోత్సవం, కాముని పున్నమి, డోలోత్సవం, శ్రీకృష్ణగోపికా ప్రేమోత్సవంగా 'హెూలీ'ని వ్యవహరిస్తారు. లి హెూలీతో ముడివడిన ప్రధానలి గాథ- కామదహనం. తన తపస్సును భగ్నం చేసిన మన్మథుణ్ని, ఈశ్వరుడు తన మూడో కన్ను తెరిచి ఫాల్గుణ పౌర్ణమినాడే భస్మం చేశాడని శివమహా పురాణం పేర్కొంది. ఈ ఘట్టమే కుమారసంభవానికి, తారకాసుర సంహారానికి ప్రాతిపదిక! అగ్ని సైతం దహించలేని మహాశక్తిమంతురాలైన హెూలిక, హిరణ్యకశిపుడి సోదరి. హరి స్మరణ వీడని తన కుమారుడిని, ఆమె ఒడిలో కూర్చోబెట్టుకుని అగ్నిప్రవేశం చేయమని హిరణ్యకశిపుడు తన సోదరిని ఆదేశిస్తాడు. హరి భక్తుడైన ప్రహ్లాదుడి స్పర్శవల్ల హెూలిక శక్తి పూర్తిగా క్షీణించి, ఆమె అగ్నికి ఆహుతి అవుతుంది. ప్రహ్లాదుడు అగ్ని కీలల నుంచి క్షేమంగా బయటకు వస్తాడు. అలా, హెూలిక దగ్ధం అయినా ఫాల్గుణ పౌర్ణమినే, ప్రహ్లాద పౌర్ణమి అంటారు. కృతయుగంలో 'దుంధ' అనే రాక్షసి అంతానికి ప్రజలు ఆనందోత్సాహాలతో హెూలీ జరుపుకొనే సంప్రదాయం ఏర్పడిందని 'చండీతంత్రం' వివరించింది. మధుర మీనాక్షి తపోదీక్షతో సుందరేశ్వర స్వామిని మెప్పించి ఫాల్గుణ పౌర్ణమినాడు వివాహమాడిందని చెబుతారు. అందుకే దక్షిణ భారతదేశం లోని ఆలయాల్లో కల్యాణవ్రతం పేరిట హెూలీనాడు శివపార్వతుల కల్యాణాన్ని నిర్వహించి, హెూలికా మిశ్రమాన్ని నివేదించి భక్తులకు ప్రసాదంగా ఇస్తారు. ఫాల్గుణ పౌర్ణమినుంచి చైత్ర పౌర్ణమివరకు నెలరోజులపాటు మామిడిపూత, వేపచిగుళ్లు, తేనె కలిపిన 'హెూలికా మిశ్రమం' స్వీకరించడం వల్ల వేసవి తాపం తొలగుతుందని చరక సంహిత తెలియజెబుతోంది. హెూలీనాడు జనావాస కూడళ్లలో పెద్ద జ్వాలను ఏర్పాటు చేసి, ఆ అగ్ని చుట్టూ ప్రదక్షిణలు చేస్తారు. అగ్ని ప్రసాదమైన భస్మాన్ని నుదుట ధరిస్తారు. ఈ భస్మాన్ని ధరించడం వల్ల సకల సానుకూల శక్తులు పెంపొంది, ప్రతికూల శక్తులు దూరమవుతాయని విశ్వాసం. యమునాతీరం బృందావనంలోలి రాసక్రీడల్లో భాగంగా శ్రీకృష్ణుడు, గోపికలపై వసంతాన్ని చిలకరిస్తే- గోపికలు ప్రేమాతిశయంతో మురళీమనోహరుడిపై పన్నీరు, పుష్పాల్ని విరజిమ్మారని శ్రీమద్భాగవతం వసంతోత్సవ వైభవాన్ని వర్ణించింది. రాధాకృష్ణుల రసరమ్య భావనా వాహినికి సంకేతంగా హెూలీపర్వం ఉత్తర భారతాన 'డోలాజాత్రా'గా వెల్లివిరుస్తుంది. ఫాల్గుణ శుద్ధ అష్టమినుంచి పౌర్ణమి వరకు ఉండే ఎనిమిది రోజుల్ని 'హెూలాష్టకం' అంటారు. అష్టదిక్పాలకుల్ని, నవగ్రహాల్ని, దశమహా శక్తుల్ని ఈ ఎనిమిది రోజులపాటు నవధాన్యాలతో పూజించే ఆచారం ఉంది. హెూలీనాడు దేవతలకు ఉద్వాసన పలికి, వారి మూర్తులపై పన్నీరు కలిపిన చందనాన్ని చిలకరించడమే హెూలీ వేడుకగా వ్యాప్తి చెందిందని, విశ్వసిస్తారు. ప్రేమైక జీవన సౌందర్యాన్ని, సమైక్య భావనా మాధుర్యాన్ని ప్రమోదంగా ప్రకటించే పర్వం రంగులకేళి- హెూలీ!

## ఘనంగా హెూలీ సంబరాలు...



కొడంగల్ ప్రతినిధి, మార్చి 18, ప్రజాపాలన: హెూలీ పండుగ సంబరాలను కొడంగల్ పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా యువకులు మహిళలు చిన్నారులు ఒకరికొకరు రంగులు పూసుకుని హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వివిధ పార్టీల నాయకులు నియోజకవర్గ ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలిపారు.

## హెూళీ సంబరాల్లో భువనగిరి రోటరీ క్లబ్ సభ్యులు



యాదాద్రి భువనగిరి జిల్లా 18 ప్రజాపాలన: శ్రీనగర్ లో హెూలీ సంబరాల్లో భువనగిరి రోటరీ క్లబ్ సభ్యులు. రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ లకు శిక్షణ తరగతులు జమ్మూ కాశ్మీర్ శ్రీ నగర్ లో జరుగుతున్న విషయం తెలిసిందే.భువనగిరి రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ గడ్డం జ్ఞాన ప్రకాశ్ రెడ్డి తదితరులు హెూలీ పండుగ సందర్భంగా అందరు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా హెూలీ సంబరాలు



ఇబ్రహీంపట్నం మార్చి 18 ప్రజాపాలన ప్రతినిధి :హెూలీ పండుగను పురస్కరించుకొని శుక్రవారం ఇబ్రహీంపట్నం మున్సిపల్లోని అనేక ప్రాంతాల్లో పిల్లలు, పెద్దలు, మహిళలు అందరూ ఆనందోత్సవాలతో ఈ పండుగను ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా సీనియర్ జర్నలిస్టు, టీయూడబ్ల్యూజే నియోజకవర్గ అధ్యక్షుడు సూరమోని సత్యనారాయణ,పలువురు జర్నలిస్టులతో కలిసి హెూళి సంబరాల్లో పాల్గొని , హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ హనుమంతు యాదగిరి, ప్రముఖ జర్నలిస్టు చెరుకూరి మల్లేష్,భరత్ రెడ్డి ,దశరథ,యాదగిరి,అరుణ్ కుమార్,సుధర్షన్,నాగేష్, బాబు, సురేష్, దశరథ, యాదయ్య, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ ఆశయ సాధన కోసం విద్యార్థులు, యువకులు కృషి చేయాలి

**భారత విద్యార్థి ఫెడరేషన్**



ఇబ్రహీంపట్నం మార్చి 18 ప్రజాపాలన ప్రతినిధి :ఎస్ఎఫ్ఐ మరియు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో మార్చ్ 23 వ తేదీన స్వాతంత్ర సమరయోధులు భగత్ సింగ్, రాజ్ గురు సుఖ్ దేవ్ ల 91 వ వర్ధంతి సందర్భంగా ఇబ్రహీంపట్నం లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నారు, ఈ సందర్భంగా ప్రచార బైక్ యాత్ర రోజున్న ఇబ్రహీంపట్నం లో ప్రారంభం ఈ రోజు మండల పరిధిలో ఉన్న కొత్తపల్లి గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహనికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు భావికడి శంకర్ సిలివేరు రాజు మాట్లాడుతూ ఈ ప్రచార యాత్ర నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు తిరిగి గ్రామాల్లోని విద్యార్థులను యువకులను కలిసి యువత సరైన మార్గం ఎంచుకునే విధంగా భగత్ సింగ్ చరిత్రను యాత్ర వివరిస్తుంది అన్నారు , నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్ చరిత్రను పుస్తకాలలో చేర్చాలి అని అన్నారు విద్యార్థి యువకులను మోసం చేసే పనిలో ప్రభుత్వాలు ఉన్నాయ్ ఎన్నికల వేల ఎన్నో గొప్ప మాటలు చెప్పిన గెలిచిన తర్వాత నిమ్మకు నిరేత్తి నట్టు వ్యవహారిస్తున్నాయ్ అని అన్నారు దేశంలో రాష్ట్రంలో ఉద్యోగాలు భర్తీ లేక నిరుద్యోగ స్థాయి పెరిగింది అన్నారు ప్రభుత్వాలు బడ్జెట్ లో కూడా ఎక్కువ నిధులు కేటాయించాలని డిమాండ్ చేసారు విద్యారి యువకులు ఈ రక్తదాన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జగన్, జంగయ్య,డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చందు నాయక్ , ఎస్ఎఫ్ఐ యాచారం మండల అధ్యక్ష కార్యదర్శులు విప్లవ్ కుమార్, సాయి కిరణ్, కొత్తపల్లి గ్రామ డివైఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు యాదగిరి, సైదులు, ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు శివ ప్రసాద్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి లో ఘనంగా హెూలీ ఉత్సవాలు

**పాల్గొన్న ఎమ్మెల్యే, ఏ సి పి, గ్రంథాలయ సంస్థ చైర్మన్**



బెల్లంపల్లి మార్చి 18 ప్రజా పాలన ప్రతినిధి: రంగుల పండుగ హెూలీ ని బెల్లంపల్లి పట్టణంలో ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, యువకులు, మహిళలు, విద్యార్థులు, పాల్గొని అత్యంత ఉత్సాహంతో జరుపుకున్నారు. శనివారం ఉదయం నుండి స్థానిక ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య నెంబర్ టూ గ్రౌండ్లో, వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన హెూలీ వేడుకల్లో పాల్గొని రంగులు చల్లుకుంటూ, ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ, శుభాకాంక్షలు తెలుపుతూ హెూలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.బెల్లంపల్లి ఏసీపీ కార్యాలయంలో పోలీస్ అధికారులు, సిఐలు, ఎస్ఐలు, కానిస్టేబుల్, మహిళా సిబ్బంది, ఏసీపీ కార్యాలయంలో హెూలీ ఉత్సవాలు ఆడంబరంగా జరుపుకున్నారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేణిగుంట్ల ప్రవీణ్ తన అనుచరులతో బూడిద గడ్డ తన నివాసం నుండి దాదాపు ముప్పై 35 మంది యువకులు తెల్లని నూతన పైజామా,లాల్చి ధరించి బైకు ల మీద తిరుగుతూ రంగులు చల్లుకుంటూ పట్టణంలోని ఆయన మద్దతుదారుల ఇంటింటికి తిరుగుతూ శుభాకాంక్షలు తెలిపారు.నెంబర్ టూ గ్రౌండు లో వివేకానంద వాకర్స్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన ఏర్పాట్లు ఆకట్టుకున్నాయి. పట్టణంలోని వివిధబస్తీలలో విద్యార్థులు, యువకులు, మహిళలు, హెూలీ పండుగ ను అత్యంత ఉత్సాహంతో జరుపుకున్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక చేయూత

**పీలారం సర్పంచ్ కొంపల్లి భారతమ్మ నర్సిములు**



వికారాబాద్ బ్యూరో 18 మార్చి ప్రజాపాలన : అంత్యక్రియలకు ఆర్థిక చేయూత అందించామని పీలారం గ్రామ సర్పంచ్ కొంపల్లి భారతమ్మ నర్సిములు అన్నారు. శుక్రవారం వికారాబాద్ మండల పరిధిలోని పీలారం గ్రామానికి చెందిన తిరుపతి రెడ్డి (24) మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సందర్భంగా సర్పంచ్ భర్త నర్సిములు మాట్లాడుతూ పీలారం గ్రామానికి చెందిన తిరుపతి రెడ్డి భూ వివాదాలతో మనస్థాపం చెంది పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో కొట్టుమిట్టాడు. వికారాబాద్ మిషన్ ఆసుపత్రిలో నిన్న సాయంత్రం చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం రూ. 10,000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. మంగలి రఘుపతి రూ. 5,000 లు ఆర్థిక సహాయం చేశారు.

## బోనకల్ ఎస్ టి కాలనీ లో ఘనంగా హెూలీ సంబరాలు




బోనకల్, మార్చ్ 18 ప్రజా పాలన ప్రతినిధి: మండల కేంద్రంలో స్థానిక ఎస్ టీ కాలనీ ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు ఉల్లాసంగా ఉత్సాహంగా జరుపుకున్నారు. సర్పంచ్ సైదా నాయక్, బీజేపీ యువనేత బి పి నాయక్ చిన్నారులు యువకులతో కలిసి సంబరాలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ సైదా నాయక్ మాట్లాడుతూ ముందుగా బోనకల్ గ్రామ ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలియపరిచారు. అనంతరం గ్రామ ప్రజలు ఇలాంటి హెూలీ సంబరాలు ముందు ముందు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. గత రెండేళ్లుగా కరోనా మహమ్మారి రావడంతో ప్రజలు పండుగలకు దూరమయ్యారని వారు అన్నారు. ఈ సంబరాలు యువకులతో కలిసి రంగులు చల్లుకుంటూ ఉల్లాసంగా ఉత్సాహంగా మహిళలు డాన్సులు వేసుకుంటూ సంబరాలను జరుపుకున్నారు. కులమత బేధాలు లేకుండా అందరూ ఆనందోత్సవాలతో జరుపుకునేది హెూలీ పండుగని, ఏడాదికి ఒకసారి వచ్చే ఈ పండుగ నిజజీవితంలో ఉత్సాహంగా జరుపుకోవాలని, వసంత రుతువు కి ఆహ్వానం పలికే వేడుక హెూలీ పండుగని, చిన్న పెద్ద తేడాలేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ, డ్యాన్సులు ఆడుకుంటూ సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన కాలనీ వాసులు బాదావత్ దాసు, బోడా అంజి, భూక్యా బాలాజీ, భూక్య సైదా, గోపి, చిన్నలు పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ కారు ప్రమాదంలో కీలక మలుపు..

(మొదటి పేజీ తరువాయి)

అనుమానాలకు తావిస్తున్నాయి. నిన్న రాత్రి, 8 గంటల 45 నిమిషాలకు ప్రమాదం జరిగింది. ఆ కారుపై ఎమ్మెల్యే స్టిక్కర్ చూసి, షకీల్‌కు ఫోన్ చేశారు పోలీసులు. గంటన్నర తర్వాత, ఆ కారు తనకు తెలిసిన దూరపు వాళ్లదని చెప్పాడు షకీల్.ఇక్కడిదాకా ఎలా ఉన్నా, రాత్రి 12 గంటలకు మళ్లీ సీన్ మారింది. అది తన ఫ్రెండ్ కారని మాట మార్చారు ఎమ్మెల్యే షకీల్. అక్కడితో ఆగలేదు, ఇవాళ పొద్దున 10 గంటలకు మీర్జా ఇన్‌ఫ్రా పేరుతో, తన ఫ్రెండ్ కారు తీసుకున్నాడని చెప్పారు. ఆ తర్వాత మధ్యాహ్నం ఒంటిగంటకు, మీర్జాకు ఎమ్మెల్యే స్టిక్కర్ ఇచ్చానని చెప్పుకొచ్చారు షకీల్.మళ్లీ ఏమైందో ఏమో, సాయంత్రం 4 గంటలకు మీర్జా తన కజిన్ అని, ఆడియో రిలీజ్ చేశారు ఎమ్మెల్యే షకీల్. మీర్జా కొడుకుతో సహా, అతని కుటుంబం కార్లో ఉందన్నారు. ఈ మాటలు మార్చేపర్వం కొనసాగుతుండగానే, నాలుగున్నరకు మరో బ్రేకింగ్ న్యూస్ తెలిసింది. నిమ్స్ ఆస్పత్రి నుంచి కాజల్ మిస్సింగ్ కలకలం రేపింది. అయితే, బాధితులతో మాట్లాడుకోవాలని చెప్పానని షకీల్ చెప్పడం చర్చనీయాంశమైంది. అటు కాజల్ మిస్సింగ్‌పై కేసు నమోదు చేశారు పోలీసులు.ఇవన్నీ చూస్తుంటే, ఇప్పుడు పోలీసులు అరెస్టు చేసిన మీర్జా, అతని కుమారుడే అసలు నిందితులా? లేక ఇంకా ఎవరైనా ఉన్నారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు ఎవర్నీ కాపాడటానికి ఎమ్మెల్యే ఇన్ని మాట్లు మార్చరనే చర్చ జరుగుతోంది. ఈ కేసులో విచారణ సజావుగా సాగుతుందా అన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. వీటన్నిటి మధ్యలో కాజల్ మిస్సింగ్ మిస్టరీగా మారింది.

## ఘనంగా హెూలీ సంబరాలు



మంచిర్యాల టౌన్, మార్చి18, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానంయందు,ఓం అష్టోత్తర యోగా పీఠ్,వాకర్స్ క్లబ్,ఫిట్నెస్ సెంటర్ వారి ఆధ్వర్యంలో .గురువారం ఘనంగా హెూలీ సంబరాలు జరుపుకున్నారు. ఉదయం 6 గంటలకి తెలుపు దుస్తులు ధరించి ఒకరికి ఒకరు రంగులు పూసుకుంటు, మాసిపోతన్న, మరుగున పడుతున్న మన పండగ సాంప్రదాయాలను తెలియజేస్తూ ఒకరికి ఒకరు అలాయి బలాయి తెలుపుకుంటూ, హెూలీ పండగ యొక్క గొప్పతనాన్ని తెలియజేసుకున్నారు. అనంతరం నృత్యాలు చేస్తూ అలరించారు.ఈ కార్యక్రమంలో యోగా పీట్ గురువుజీ గుండా విజయ్ కుమార్ ఆర్య, యోగా పీఠ్ అధ్యక్షులు ముక్త వేణుగోపాల్,ప్రధాన కార్యదర్శి కోడూరి శ్రీనివాస్,కోశాధికారి మల్యాల శ్రీపతి,వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు సందెల వెంకటేష్,ప్రధాన కార్యదర్శి సాగర్,ఫిట్నెస్ సెంటర్ అధ్యక్షుడు కుమార్,ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్, తదితర అన్ని కమిటీల సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు



బోనకల్ ,మార్చ్ 18 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని రావినూతల గ్రామం లో అయ్యప్ప స్వామి జన్మదినం ఘనంగా నిర్వహించారు. ఫాల్గుణ మాసం ఉత్తరా నక్షత్రం పౌర్ణమి తిథి న స్వామివారు లోక కల్యాణార్థం ఈ భూమిపైకి హరి హరుల సంగమం వలన ఆవిర్భవించారని, అట్టి అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు శుక్రవారం రావినూతల గ్రామ శివాలయం నందుశ్రీ అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు పంచామృత ఫల అభిషేకములు గురు స్వామి గుర్రం నరేష్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిరియాల నాగేశ్వరావు ,బోయినపల్లి రాంబాబు ,పెంట్యాల రాజేష్ ,కొండ, ఉప సర్పంచ్ బోయినపల్లి కొండలు, అయ్యప్ప భక్త బృందం మరియు గ్రామ ప్రజలు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## నారపోగు నాగభూషణం వర్ధంతి కార్యక్రమం



తల్లాడ, మార్చి 18 (ప్రజాపాలన న్యూస్): రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు, గొల్లగూడెం సర్పంచ్ నారపోగు వెంకటేశ్వర్లు తండ్రి నాగభూషణంకు తల్లాడ ప్రజాప్రతినిధులు శుక్రవారం నివాళులర్పించారు. నాగభూషణం తొలి వర్ధంతి సందర్భంగా ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, జడ్పిటిసి దిరిశాల ప్రమీల హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బాలపేట సర్పంచ్ కోసూరి వెంకట నరసింహారావు, అంబేద్కర్ నగర్ సర్పంచ్ జొన్నలగడ్డ కిరణ్ బాబు, టిఆర్ఎస్ పార్టీ జోనల్ చైర్మన్ దిరిశాల దాసురావు, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కోడూరు వీర కృష్ణ తదితరులు ఉన్నారు.

## ప్రమాదవశాత్తు ఈతవనం దగ్నం



కోరుట్ల, మార్చి 18 ( ప్రజాపాలన ప్రతినిధి): కోరుట్ల మండలంలోని జోగన్ పల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగింది. సుమారు 1600 ఈత చెట్లు అగ్నికి ఆహుతి అయిపోయాయి. ఈత వనం చేతికి వచ్చే సమయం లో అగ్ని ప్రమాదం జరగడం వలన గీత కార్మికులు అవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గీత కార్మికులు మాట్లాడుతూ అగ్ని ప్రమాదం వలన అపార నష్టం కలిగిందని వృత్తి రీత్యా గీత కార్మికుల కుటుంబాలు ఈత చెట్ల మీదనే ఆధార పడి జీవిస్తున్నారని జరిగిన నష్టానికి ప్రభుత్వం సహాయం చేసి గీత కార్మికులను ఆదుకోవాలని కోరారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | సిద్దిపేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| బోడ మమత | - | జగిత్యాల | - | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | - | మయూర్ సెంటర్ | - | 9160400339 |
| మాలేడు నరేందర్ | - | ఖమ్మం రూరల్ | - | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | - | ఖమ్మం టౌన్ | - | 9948327333 |
| కోన.నరసింహారావు | - | మధిర రూరల్ | - | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్య.శ్రీను | - | బోనకల్ | - | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | - | ఎర్రుపాలెం | - | 8142196692 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీపట్నం | - | 9618028334 |
| భుక్య శ్రీను | - | బోనకల్ | - | 86881020885 |
| సాయికృష్ణ | - | వైరా | - | 9951486635 |
| పి.పండు | - | చేవేళ్ల | - | 9963293635 |
| గొల్లపూడి దశరధన్ | - | జిల్లేడు, చౌదరిగూడ | - | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | - | రాజేంద్రనగర్ | - | 9666603538 |


## చెన్ను భాస్కర్, కళావతి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు..



తల్లాడ, మార్చి 18 (ప్రజాపాలన న్యూస్): రాధాకృష్ణుల కళ్యాణం లోకకళ్యాణమని జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ పేర్కొన్నారు. తల్లాడ మండలంలోని అన్నారుగూడెంలో ప్రతి ఏటా హోలీ పండుగ సందర్భంగా చెన్ను భాస్కర్ రావు, కళావతి దంపతుల ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాల నుండి రాధాకృష్ణుల కళ్యాణం వైభవంగా నిర్వహిస్తారు. రాత్రి సమయంలో జరిగే కళ్యాణానికి ఉదయం తోరణాలంకరణ పూజా కార్యక్రమంలో పాల్గొన్న మల్లిబాబు యాదవ్ ను నిర్వాహకులు, స్థానిక యాదవ సంఘం నేతలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాల వల్ల గ్రామాలు ప్రశాంతంగా ఉంటున్నాయని ప్రజలంతా సుభిక్షంగా జీవించాలని, పాడి పంటలు, పిల్లాపాపలతో ప్రతి కుటుంబం ఆనందంగా జీవిస్తుందని, శ్రీకృష్ణ పరమాత్ముని ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాధాకృష్ణుల కళ్యాణం జరుగుతుందని నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చెన్ను భాస్కర్, కళావతి దంపతులు, యాదవ సంఘం నాయకులు పంపాద్రి, బి రామకృష్ణ, ఆర్ పాపారావు, డి కృష్ణయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కులాలు,వర్గాలకు అతీతంగా జరుపుకునే పండగే హోలీ : అమీర్ పేట మాజీ కార్పొరేటర్ శేషుకుమారి



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :కులాలు, మతాలతో సంబంధం లేకుండా ప్రజలందరూ ఐక్యంగా,ఆనందంగా జరుపుకునే పండుగ హోలీ అని,ఈ హోలీ ప్రతి ఇంటా వెలుగులు తెప్పించే ఆనంద కేళి గా మారాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు అమీర్ పేట మాజీ కార్పొరేటర్ శేషుకుమారి. అమీర్ పేట డివిజన్లోని బాపు నగర్ లో మాజీ అధ్యక్షుడు రాకేష్ జాదవ్ మరియు సీనియర్ సిటిజన్స్ బాపునగర్ వారి ఆధ్వర్యంలోనిర్వహించిన హోలీ వేడుకల్లో స్థానికులు మరియు తెరాస నేతలతో కలిసి మాజీ కార్పొరేటర్ శేషు కుమారి హోలీ వేడుకల్లో పాల్గొన్నారు . ఈ సందర్భంగా శేషు కుమారి బంజారా వేషధారణ ధరించి ఒకరికొకరు రంగులు చల్లుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో శేషు కుమారితో రాకేష్ జాదవ్ , బాలు నాయక్,వీ టీ నాయక్,మదన్ సింఘ్,పీకి బాయి,లక్ష్మి, బాస లక్ష్మి,నరసింహ,బలరాం,సచిన్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## ధన్నారంలో ఘనంగా హోలీ సంబరాలు



వికారాబాద్ బ్యూరో 18 మార్చి ప్రజాపాలన: సామాజిక సమైక్యతను, సమిష్టి భావనను హోలీ పండుగ వ్యక్తీకరిస్తుంది. వసంతోత్సవం, మధురోత్సవం, మదనోత్సవం, కాముని పున్నమి, డోలోత్సవం, శ్రీకృష్ణగోపికా ప్రేమోత్సవంగా 'హోలీ'ని వ్యవహరిస్తారు. అగ్ని సైతం దహించలేని మహాశక్తిమంతు రాలైన హోలిక, హిరణ్యకశిపుడి సోదరి. హరి స్మరణ వీడని తన కుమారుడిని, ఆమె ఒడిలో కూర్చోబెట్టుకుని అగ్నిప్రవేశం చేయమని హిరణ్యకశిపుడు తన సోదరిని ఆదేశిస్తాడు. హరి భక్తుడైన ప్రహ్లాదుడి స్పర్శవల్ల హోలిక శక్తి పూర్తిగా క్షీణించి, ఆమె అగ్నికి ఆహుతి అవుతుంది. ప్రహ్లాదుడు అగ్ని కీలల నుంచి క్షేమంగా బయటకు వస్తాడు. అలా, హోలిక దగ్ధం అయినా ఫాల్గుణ పౌర్ణమినే, ప్రహ్లాద పౌర్ణమి అంటారు. కృతయుగంలో 'దుంధ' అనే రాక్షసి అంతానికి ప్రజలు ఆనందోత్సాహాలతో హోలీ జరుపుకొనే సంప్రదాయం ఏర్పడిందని 'చండీతంత్రం' వివరించింది. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ధన్నారం గ్రామంలో ఫ్రెండ్స్ అసియేషన్ ఆధ్వర్యంలో చిన్నారుల్ను యువత హోలీ సంబరాలను ఘనంగ్గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ సంబరాల్లో ఫ్రెండ్స్ యువజన సంఘం నాయకులు మాజీ సర్పంచ్ చిట్టెపు వెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపిటిసి రఘువీరా రెడ్డి నాయకులు ఆనంద్ రాకేష్ బాలకృష్ణ శ్రీకృష్ణ రవి శ్రీనివాస్ శేఖర్ గోపాల్ తదితర్నులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా హోళీ సంబురాలు



మంచిర్యాల బ్యూరో, మార్చి18, ప్రజాపాలన : మంచిర్యాల పట్టణంలో ఆర్యవైశ్య సంఘం, వాసవీ ఆర్య వైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో వాసవీక్లబ్స్ సంయుక్తంగా శుక్రవారం హోళి పర్వదినం సందర్భంగా రంగుల పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక కాలేజీ రోడ్లోని వాసవి ఆర్యవైశ్య గో క్షేత్రంలో ఉదయం నుండి వివిధ రకాల సాంప్రదాయ రంగులతో పెద్ద ఎత్తున యువకులు, మహిళలు, వైశ్య సంఘం, యువజన సంఘం, వాసవీక్లబ్, వాసవీ వనితాక్లబ్, కపుల్స్ క్లబ్, యూత్ క్లబ్ సభ్యులు ఉత్సాహంగా హోళి సంబరాలను జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటు ఆనందంగా పండగను నిర్వహించుకున్నారు. అనంతరం పట్టణంలోని ప్రధాన వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ హోళి సంబరాల్లో పట్టణ వైశ్య సంఘం అధ్యక్షుడు దొంతుల ముఖేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్త రాజేశం , ప్రధాన కార్యదర్శి అంచూరి నాగేష్, కోశాధికారి ముత్యాల శ్రీనివాస్, సమన్వయకర్త గంప చంద్రశేఖర్ , అడిషనల్ సెక్రటరీ ఎర్రం వెంకటేష్ , యువజన సంఘం అధ్యక్షుడు కంభంపాటి కమలాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ విజయప్రసాద్, ప్రధాన కార్యదర్శి తనుకు శ్రీనివాస్, కోశాధికారి పడకంటి ప్రవీణ్, సంఘం నాయకులు , , కొత్త సురేందర్, ప్రొద్దుటూరి శ్రీశైలం, గుండం అశోక్, పుల్లూరి బాలమోహన్, అప్పాల శ్రీధర్ , వుత్తూరి రమేష్, చిలువేరు ప్రవీణ్, తోట ప్రవీణ్, నాగిశెట్టి శ్రీనివాస్, ముక్తా వేణు, వాసవీక్లబ్ అధ్యక్షుడు కేశెట్టి వంశీకృష్ణ, వనితాక్లబ్ అధ్యక్షురాలు గౌరిశెట్టి ధనలక్ష్మి, కార్యదర్శి గంప వాసవీ, కపుల్స్ క్లబ్ అధ్యక్షులు గడ్డం రమాదేవి రమేష్, యూత్ క్లబ్ అధ్యక్షుడు మల్యాల యోగేశ్వర్, కోశాధికారి బోనగిరి సాయి, మరియు వైశ్య సంఘం నాయకులు యువజన సంఘం నాయకులు, వార్డ్ కమిటీ సభ్యులు, వాసవి క్లబ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విరాళం అందజేసిన మర్రి నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం మార్చి 18 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మేట్ మండల్ బాచారం గ్రామం ఈనెల 21వ తేదీన జరిగే శ్రీ జ్ఞాన గిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు,ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి ఆలయ అభివృద్ధికి తనవంతుగా 11 వేల రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు,ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంతోష కిషన్, ఉప సర్పంచ్ ప్రభాకర్, దేవాలయ కమిటీ చైర్మన్ జగదీశ్వర్ గౌడ్, కమిటీ సభ్యులు కృష్ణ యాదవ్, నర్సింగ్ రావు ,శ్రీనివాస్ గౌడ్, మురలీ విజయ్ కుమార్, వెంకటేష్ గౌడ్, శ్రీకాంత్ ,రవి యాదవ్, రామాంజనేయులు, తీగల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## హోలీ సంబురాల్లో జెడ్పీ చైర్మన్ దావ వసంత



జగిత్యాల, మార్చి 18 ( ప్రజాపాలన ప్రతినిధి): హోలీ పండుగను పురస్కరించుకుని జెడ్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్ ప్రజా ప్రతినిధులతో, ప్రోగ్రెసివ్ రికగ్నైసెడ్ టీచర్స్ యూనియన్ (పిఆర్ టియూటిఎస్) మరియు మీడియా మిత్రులతో కలిసి హోలీ సంబురాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ చిన్నాపెద్ద తేడా లేకుండా అందరు కలిసి జరుపుకునే పండుగ హోలీ అని చెప్పారు. కావున ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ మేరకు పిఆర్ టియూ-టిఎస్ జిల్లా అధ్యక్షులు యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ఆనందరావు, పిఆర్ టియూటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ ఇతర ప్రజా ప్రతినిధులతో హోలీ వేడుకల్లో పాల్గొని రంగులు చల్లుకున్నారు.

## గ్రామంలో హోళీ పండుగ సంబరాలు



బీరుపూర్, మార్చి 18 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ తాళ్లధర్మారం గ్రామంలో హోళి పండుగను పురస్కరించుకోని సర్పంచ్ నల్ల మహిపాల్ రెడ్డి ప్రజా ప్రతినిధులతో మరియు మిత్రులతో కలిసి హోలీ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చిన్న పెద్ద తేడా లేకుండ అందరు జరుపుకునే పండుగ హోలీ పండుగ అని తెలిపారు. హోలీ వేడుకల్లో నారపాక రమేష్ వార్డ్ మెంబెర్స్ లక్ష్మణ్ నరేష్ మల్లేశం శెంకర్ భూమేష్ అశోక్ రవి మహేందర్ యూత్ సభ్యులు మహేందర్ రెడ్డి సతీస్ హరికృష్ణ రాజేందర్ సంపత్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంతిమ యాత్రలో పాల్గొన్న చొప్పదండి ఎమ్మెల్యే



కొడిమ్యాల, మార్చి 18 (ప్రజాపాలన ప్రతినిధి): కొడిమ్యాల మండల కేంద్రంలోని లింగంపల్లి లత గురువారం రోజున పాము కాటు వేయడంతో మృతి చెందగా అంతిమయాత్రలో పాల్గొని మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజెసి దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి ప్రభుత్వ పరంగా ఆదుకునేలా చూస్తానని అన్నారు. వారి వెంట సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పునుగోటి కృష్ణ రావు, వైస్ ఎంపీపీ పార్లపల్లి ప్రసాద్, పార్టీ మండల అధ్యక్షుడు పులి వెంకటేష్ గౌడ్, కోఆప్షన్ సభ్యులు నసీరుద్దీన్, ఉప సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కొలాపురం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాల సిఆర్టీలను క్రమబద్ధీకరించాలి



బీరుపూర్, మర్చి18 (ప్రజాపాలన ప్రతినిధి): సీఎం కేసీఆర్ అసెంబ్లీలో కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని పేర్కొనడంతో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో 18 సంవత్సరాల నుండి తక్కువ వేతనాలతో విద్యాబోధన చేస్తున్న వారిని ఆదుకోవాలని 1804 మంది సిఆర్టీలందరికీ ఎలాంటి షరతులు లేకుండ క్రమబద్ధీకరించాలని ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా సిఆర్టీల యూనియన్ అధ్యక్షుడు బిజిలి రవీందర్ కరీంనగర్ లో ఐటి మరియు పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ను కలసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపి వినతిపత్రం అందజేశారు. 11వ పిఆర్సీ ప్రకారం మూల వేతనం చెల్లించాలని 61 సంవత్సరాల వరకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. మంత్రి కేటీఆర్ సానుకూలంగా స్పందించరని తెలిపారు. సిఆర్టీ నాయకులు బానోతు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## సీబీఐ మాజీ డైరెక్టర్ లక్ష్మి నారాయణని స్వాగతించిన మధిర సేవా సమితి ఉపాధ్యక్షుడు మాజీ శివాలయం చైర్మన్ శ్రీనివాస రావు



మధిర మార్చి 18ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు జరిగిన కార్యక్రమం ముఖ్య అతిధి సిబిఐ డైరెక్టర్ రికార్డ్ జె డి లక్ష్మీనారాయణ మధిర మాజీ శివాలయం చైర్మన్ శ్రీనివాస రావునిన్న ఆర్ ఫౌండేషన్ మొదటి వార్షికోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ సిబిఐ డైరెక్టర్ గౌరవనీయులు జేడీ లక్ష్మీనారాయణ ని మధిరసేవాసమితిఉపాధ్యక్షుడుకోమటిడిశ్రీనివాసరావు స్వాగతిస్తూ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ నిస్వార్ధ వ్యక్తి, నిజాయితీ గల అధికారి, సరస్వతీ పుత్రుడు, సమాజం అభివృద్ధిలో తన వంతు సూచనలతో, నిరంతర వక్తగా ముఖ్యంగా యువతను ప్రోత్సహిస్తూ వారిలో ఉన్న నైపుణ్యాలను వెలికితీసి సమాజం కొరకు మనం చేయవలసిన కర్తవ్యాలను గురించి తెలియజేస్తూ అందరికీ నోటిలో నాలుక లాగా అందరి మనసును గెలుచుకున్న మహా వ్యక్తి మన సిబిఐ డైరెక్టజేడీలక్ష్మీనారాయణచెందుతుందిఇలాంటి గొప్ప వ్యక్తిని ఆహ్వానించడానికి నాకు అవకాశం ఇచ్చిన ఆర్కే ఫౌండేషన్ అధ్యక్షులు వారికి నిర్వాహకులు కమిటీకి అభినందనలు తెలియజేస్తున్నాను.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## పాఠాలు

బెంగాలి రచయిత శరత్‌బాబు రవీంద్రనాథ్ ఠాగూర్ నవలల్లో, మహిళల్ని తల్లిలా గౌరవించాలని రాశారు. స్కూల్లో టీచర్లు కూడా స్త్రీలను తల్లిగా, అక్కగా, చెల్లిగా గౌరవించాలని చెప్పే వారు. ఇంతకుముందే చెప్పినట్టు ఇంగ్లీషు పాఠ్యపుస్తకాల్లోని ప్రేమ పాఠాలను వెంకట కిషన్‌రావు సార్ బాగా వర్ణించి చెప్పేవారు. అవి ఆకర్షణీయంగా వుండేవి. తెలుగు టీచర్ భాస్కరరెడ్డి సార్ స్త్రీలు పువ్వులవంటి వారని, పురుషులే తుమ్మెదలవలె స్త్రీల దగ్గరకు పోవాలని వర్ణించేవారు. సి. నారాయణరెడ్డి, తాను కలిసి చదువుకున్నామని, సి. నారాయణరెడ్డి అలా ఎదిగారని, నేను ఇలా ఉండిపోయానని చెప్తుండేవారు. మాకు సమాజంలో ప్రేమ వ్యక్తంచేసే అవకాశం ఉండేది కాదు. అది ప్రేమ అని కూడా చెప్పడానికి లేదు. బాల సాహిత్యంలో, కథలు, నవలల్లో, సినిమాల్లో చూసి, చదివి కొన్ని భావాలకు అప్పుడప్పుడే స్పష్టత ఏర్పడుతూ వచ్చింది. ఆ భావాలను అలా రకరకాల పాటల రూపంలో వ్యక్తం చేసేవారు. మా పేదతనం, అమ్మ నాపై పెట్టుకున్న ఆశలు, అమ్మ అదుపు ఆజ్ఞలు, కుటుంబ వేదనలు, ప్రేమ భావాల పట్ల ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేని దశలో కొనసాగుతూ రావడం జరిగింది. అయితే అప్పుడప్పుడు ప్రేమ భావాలు కలిగినప్పుడు వాటిని కవితల రూపంలో, కథల రూపంలో రాసేవాళ్లం. అలా రాయడానికి ప్రభాకర్, రామస్వామ వంటి ఐదారుగురు మిత్ర బృందం మధ్య పోటీ ఉండేది. లైబ్రరీలో బసవరాజు అప్పారావు, కృష్ణశాస్త్రి వంటివారి అమలిన శృంగారం, భావకవిత్వం, విషాద ప్రేమ గీతాలు బాగా ఆకర్షించాయి. వాటిని ఆలపించుకుంటూ స్వంతంగా కూడా అలాంటి భావాలను కవితలుగా అల్లుకుంటుండేవాళ్ళం. ముద్దు రామకృష్ణయ్య తరువాత ప్రధానోపాధ్యాయులుగా వచ్చిన జి.ఆర్.నర్సయ్య 29-9-1966 - 2-10-1966 దాకా గాంధీ శతజయంతి సందర్భంగా గాంధీ సప్తాహం నిర్వహించారు. 24 అక్టోబర్ 1966న ఐక్యరాజ్య సమితి దినోత్సవాన్ని జరిపారు. 2 నవంబర్ 1966 నుండి ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా డి.ఎస్.రెడ్డిని తొలగించడానికి వ్యతిరేకంగా తెలంగాణ వ్యాప్తంగా సాగిన విద్యార్థుల సమ్మె జగిత్యాలలో కూడా జరిగింది. అప్పుడు మాపై భాష్ప వాయు గోళాలను ప్రయోగించారు. నవంబర్ 5వ తేదీన జరిగిన పోలీస్ కాల్పుల్లో విద్యార్థులకు గాయాలయ్యాయి. తోవ వెంట వెళుతున్న సర్వేయర్ ఉద్యోగి మృతి చెందాడు. జి.ఆర్.నర్సయ్య హయాంలో కొన్ని కొత్త తరగతి గదుల నిర్మాణం జరిగింది. అదే సమయంలో ఆయన ఇంటి పని కూడా ప్రారంభించడంతో స్కూలు డబ్బులతోనే ఇల్లు కడుతున్నాడని అప్రదిష్ట పాలు చేసే ప్రచారం జరిగింది. 1-12-1966 నుండి 5-12-1966 గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ జరిగింది. దాని ప్రారంభం, ముగింపు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. 24 ఫిబ్రవరి, 1967న ఏడవ నిజాం హైదరాబాద్ పాలకుడు మీర్ ఉస్మాన్ అలీఖాన్ మరణించిన సందర్భంగా 25వ తేదీన జి.ఆర్.నర్సయ్య డ్రామా హాలులో సంతాప సభ నిర్వహించారు. మరుసటి రోజు ఫిబ్రవరి 26న స్కూలు వార్షికోత్సవం జరిగింది. దానికి ఆనాటి స్థానిక శాసనసభ్యుడైన కాసుగంటి లక్ష్మి నర్సింహారావు అధ్యక్షత వహించారు. స్కూలు తరఫున వెలువరించిన 'స్రవంతి' సంచికను కరీంనగర్ నుండి ముఖ్య అతిథిగా వచ్చిన గెజిటెడ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ స్కూల్స్ ఆవిష్కరించాడు. మాకు ఆ వేదికపై బహుమతులు ఇవ్వబడ్డాయి. వారి చేతుల మీదుగా అందుకోవడం ఒక ఉత్తేజం. స్రవంతి సంచికలో నా పద్య కవిత ఉండడం నా సంతోషానికి అవధులు లేవు. స్రవంతి పాఠశాల సంచికలో ఒక కవిత గురించి ముస్లిం విద్యార్థులు రెండు, మూడు రోజులు సమ్మె చేశారు. 'మొండితురకవారు దండెత్తగా వచ్చి' అనే చరణంలోని మొండితురకవాడు అనే పదప్రయోగాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళనకు దిగారు. ఈ సంచికలో ముప్పాళ్ళ లక్ష్మణరావు (మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి గణపతి) గారి కవిత కూడా ఉంది. అది ధనికులు, పేదల గురించి, వర్గ వ్యత్యాసాల గురించి రాసిన కవిత. ఆయన 12వ తరగతి ఐదో సెక్షన్‌లో బైపిసిలో ఉండేవాడు. నాది ఆరో సెక్షన్. కామర్స్ సెక్షన్. నాకు ఉపన్యాసాల పోటీల్లో, వ్యాసరచన పోటీల్లో బహుమతులు వస్తుంటే, ఆరాధనగా చూస్తుండేవారు. స్రవంతి సంచికలో ఆర్. పుల్లయ్య సార్ వచన కవితలకు ప్రాధాన్యత ఇచ్చేవాడు. స్కూల్లో జరిగే కవి సమ్మేళనంలో ఇతర టీచర్లు పద్యాలకు ప్రాధాన్యత ఇస్తే, ఆర్. పుల్లయ్య సార్ వచన కవిత్వానికి ప్రాధాన్యత ఇచ్చి, దానిగురించి వాదించి తన కవిత చదివేవారు.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## అభిమానుల కోలాహలం మధ్య మల్లాది వాసు సవిత దంపతుల జన్మదినం మరియు వివాహ వార్షికోత్సవ వేడుకలు



మధిర మార్చి 18 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడు టిఆర్ఎస్ నాయకులు పారిశ్రామికవేత్తమధిర లైన్స్ క్లబ్ చైర్మన్ కౌన్సిలర్లు లిమల్లాది వాసు సవితలి దంపతుల వివాహ వార్షికోత్సవం మరియు మల్లాది వాసు జన్మదినాన్ని శుక్రవారం అభిమానుల కోలాహలం మధ్య ఘనంగా నిర్వహించారు మున్సిపాలిటీ పరిధిలో లో భారీ ర్యాలీగా వెళ్లి గవర్నమెంట్ హాస్పిటల్ షెంట్లకు బ్రెడ్ డ్రై ఫ్రూట్స్ పంపిణీ చేశారు మల్లాది వాసు అభిమానులు యూత్ నాయకులు టిఆర్ఎస్ నాయకులు సామాజిక సేవా సంఘం నాయకులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పలు కేక్ లను మల్లాది వాసు సవిత దంపతుల చేతుల మీదుగా కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. అదే విధంగా డాక్టర్ వసంతమ్మ మానసిక వసతి గృహంలో ఉన్న వికలాంగులకు అన్నదానం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రజల మధ్యలో అనేక సేవలు చేస్తూ అనేకమందికి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం ఎలా మల్లాది సేవాసమితి ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజల మనిషి ప్రజాసేవకే అంకితమైన మల్లాది వాసు దంపతులకు పుట్టినరోజు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రజలు నాయకులు మీడియా మిత్రులు శుభాకాంక్షలు తెలుపుతూ మీరు నిండు నూరేళ్ళు ఉండాలని ఆ దేవుని కోరుకుంటూ న మున్సిపాలిటీ ప్రజలు వారికి ఇలాంటి జన్మదిన పెళ్లిరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు తెలిపారుఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కనుమూరు వెంకటేశ్వరావు పట్టణ ఉపాధ్యక్షులు గూడెల్లి నాగరాజు జెవి రెడ్డి, ఏలూరి నాగేశ్వరరావు ఆవుల కృష్ణ, చల్లా గోవర్ధన్, నాగబాబు, చారి మధిర సేవాసమితి అధ్యక్షులు పల్ల పోతు ప్రసాదరావు మిర్యాల కాశయ్య చారుగుండ్ల నరసింహమూర్తి కాకతీయ కమ్మ సంఘ నాయకులు చెరుకూరి నాగార్జున, మట్టూరి రాజా, కిష్టాపురం సర్పంచ్ బుర్రి బాబు, కౌన్సిలర్ పగిడిపల్లి కాశీ తదితరులు పాల్గొన్నారు.

## మధిర లో ఘనంగా ప్రారంభమైన రాష్ట్ర స్థాయి పౌరాణిక సాంఘిక నాటకాలు




మధిర మార్చి 18 ప్రజా పాలన ప్రతినిధి :మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడు సీతారామాంజనేయ కళాపరిషత్ ఆధ్వర్యంలో రెండు రాష్ట్రాల స్థాయి సాంఘిక పౌరాణిక జానపద నాటిక ప్రదర్శన ఘనంగా నిర్వహించి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి ఎమ్మెల్సీ కొండబాల కోటేశ్వరరావు ఎంపీపీ లలిత్ మున్సిపల్ చైర్మన్ లత పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం జరిగిన అనంతరం ఈ సందర్భంగావారుమాట్లాడుతూఅంతరించిపోతున్న కళలను బ్రతికిస్తున్న కళాకారులకు వందనాలు.మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండి తోక లత జయకర్.మధిర రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో శ్రీ సీతారామాంజనేయ కళాపరిషత్ ఆధ్వర్యంలో రెండు రాష్ట్రాల స్థాయి పౌరాణిక సాంఘికనాటకపోటీలుశుక్రవారంఘనంగాప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత జయకర్ మాట్లాడుతూ ఆధునిక యుగంలో అంతరించిపోతున్న అటువంటి ఆనాటి పౌరాణిక నాటకాలను ఇంకా ప్రజల్లోకి తీసుకు వెళ్తున్న ఈ కళాకారులకు నా యొక్క వందనాలు అని మున్సిపల్ చైర్ పర్సన్ లత జయకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంనికి ముఖ్య అధితి తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు , ఎంపీపీ లలిత , చైర్మన్ చిత్తరి నాగేశ్వరావు , ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు ,22వార్డ్ కౌన్సిలర్ కట్ట గాంధీ , మధిర మండల తెరాస అధ్యక్షులు రావూరి శ్రీనివాస్ , గౌరవ అధ్యక్షులు కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గేట్ ఆలిండియా ఫస్ట్ ర్యాంకర్ ప్రణీత్ కుమార్ ను సన్మానించిన రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాధం



మధిర మార్చి 18 ప్రజాపాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడు రాష్ట్ర తెలుగుదేశం ఉపాధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం ఇంజనీరింగ్ విభాగంలో ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంకు సాధించిన కుటుంబాన్ని నిన్న విడుదల అయిన గేట్ 2022 ఫలితాలలోఇన్స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్ విభాగంలో ఆలిండియా ఫస్ట్ ర్యాంకు సాధించిన పట్టణవాసి మధ్యతరగతికి చెందిన మాచర్ల శ్రీనివాస్ ,రమారమణి దంపతుల కుమారుడు ప్రణీత్ కుమార్ అవారి నివాసంలో ఈరోజు మాధాహ్నం పుష్పగుచ్చెమ్ ఇచ్చి సన్మానించి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసి మరింత ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఆశీర్వదించి సతోషంవెలుబుచ్చిన తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ,రిటైర్డ్ హెచ్‌ఎమ్ రాయపట్నం ఉపసర్పంచ్ టీడీపీ మధిర మండల అధ్యక్షులు మార్నీడు పుల్లరావు,రాష్ట్ర తెలుగు మహిళా సెక్రటరీ శ్రీమతి మేడేపల్లి రాణి ,పట్టణ టిడిపి సీనియర్ నాయకులు పాశం రామనాథం ,నాగులొంచ శ్రీనివాసరావు చిరపంగి శ్యామ్ కుమార్ తదితరులు తాము చిరు వ్యాపారం చేస్తూ ఇద్దరు కుమార్తెలను పై చదువులు చదివించి స్థిరపడేట్లు చేయటంతో పాటు కుమారుడును అత్యుత్తమ చదువరిగా నిలిపిన కుటుంబ సభ్యులకు అభినందనలు తెలియజేసి హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు రాష్ట్రప్రజలు ప్రణీత్ కుమార్ మరియు వారి సహచర ర్యాంకరులనుతలచుకొని గర్వపడుతున్నారని డాక్టర్ రామనాధం అన్నారు.

## అమల్లోకి వచ్చిన ఆర్టీసి కొత్త ఛార్జీలు

తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి :టి ఎస్ ఆర్ టి సి ప్రయాణికులకు ఆయనకు చార్జీలను పెంచింది ఆర్టీసీ నష్టాల్లో కూరుకుపోయింది అన్నా కారణంతో పెట్రోల్ ధరలు పెరుగుతుండటంతో ఆర్టీసీ ప్రయాణికుల చార్జీలను పెంచింది కొన్నిచోట్ల తగ్గించింది ఇరవై ఒక్క రూపాయి ఉన్నచోట 20 రూపాయలకు తగ్గించింది పన్నెండు రూపాయలు ఉన్న చోట పది రూపాయలకు తగ్గించింది మిగతా చోట్ల ధరలను పెంచుతూ ఆదేశాలు జారీ చేయడంతో శుక్రవారం నుండి అమలులోకి వచ్చాయి ప్రజలు అర్థం చేసుకొని చెల్లించాలని ఆర్టీసీ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు ఆర్టీసీ తీవ్రంగా నష్టపోయిన సంగతి ప్రజలకు తెలిసింది ఈసారి ప్రభుత్వం సాయం చేయకపోవడంతో తప్పకుండా పెంచాల్సి వస్తుందని పెంచారు పోయిన సంగతి తెలిసిందే ప్రజలు సహకరించి ప్రయాణం చేయాలని ఆర్టీసీ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు

## శంకరాచారి సేవలు అభినందనీయం: జేడీ లక్ష్మీనారాయణ



మధిరమార్చి 18 ప్రజాపాలన ప్రతినిధిమున్సిపాలిటీ పరిధిలో గురువారంనాడు జరిగిన కార్యక్రమంలో భాగంగా ఆర్కే ఫౌండేషన్ ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా మధిర టౌన్ లో లడక్ బజార్ కు చెందిన రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ కార్యదర్శి, చిన్న తరహా సివిల్ కాంటాక్టర్ బాణాల స్వచ్ఛందసంస్థ డైరెక్టర్ శ్రీ బాణాల శంకరాచారీ సేవలు వెలకట్టలేనివి అని మధిర కు చెందిన ఆర్కె ఫౌండేషన్ నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ నిస్సి హరిణి బృందం అన్నారు. శంకరాచారి కరోనా సమయం ఎంతో మంది అబాగ్యులకు బియ్యం సరుకులు బట్టలు పంపిణి చేసినారు. ప్రముఖ సామాజిక సేవకులు లంకా కొండయ్య స్పూర్తితో సలహాలు సంప్రదింపులు చేస్తూ సంఘ సేవలో పలు సూచనలు పాటిస్తూ మధిర, ఖమ్మం, ఎర్రుపాలెం మండలాల్లో ఎంతో మందికి కరోనా బాధితులకు సహాయం చేయటం ఎంతో అభినందనీయం అని నిన్న జరిగిన అవార్డు ఫంక్షన్లో శంకరా చారికి జేడీ లక్ష్మి నారాయణ చేతులు మీదగా జాతీయ పురస్కారం అందజేసినారు. ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు బొమ్మెర రామ్మూర్తి బెజవాడ రవి బాబు మధిర ప్రముఖులు వివిధ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ లు పాల్గొన్నారు.

## 19 వ వార్డు కౌన్సిలర్ మాధవి ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు



మధిర మార్చి 18 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడు వార్డ్ కౌన్సిలర్ మాధవి ఆధ్వర్యంలో హోలీ పండుగ సందర్భంగా ఘనంగా హోలీ వేడుకలు తన వార్డ్ లో ప్రజలతో మమేకం అయిపోయి హోలీ పండుగ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హోలీ పండుగ రోజున అందరూ ఆనందోత్సాహాలతో ఉండాలని అని వారు తెలిపారు.హోలీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని టిఆర్ఎస్ 19వ వార్డు సభ్యులు కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు నిర్వహించారు. హోలీ వేడుకల్లో టిఆర్ఎస్ 19 వార్డు సభ్యులతో హోలీ పండగ జరుపుకోవడం ఆనందం ఉందని తెలిపారు అందరికీ హోలీ శుభాకాంక్షల్ను తెలిపారు.

## టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా హోలీ వేడుకలు

మధిర మార్చి 18ప్రజాపాలన ప్రతినిధి :మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడు టీఆర్ఎస్ కార్యాలయం లో టిఆర్ఎస్ నాయకుడు హోలీసందర్భంగా ఘనంగా సంబరాలు నిర్వహించారుహోలీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని టిఆర్ఎస్ మండల పట్టణ కమిటీ ల ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగ్గా వారు మాట్లాడుతూ మండల ప్రజలకు పట్టణ ప్రజలక్కు హోలీ శుభాకాంక్షలుకెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు రాష్ట్రంలో ఆనందోత్సవాల మధ్యయ హోలీ పండుగ జరుగుతుందనిఅన్ని వర్గాల ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు నాయకులు. హోలీ వేడుకల్లో సంబరాల్లో మిఠాయిలు స్వీట్లు ఆనందోత్సవం టిఆర్ఎస్ నాయకులు హోలీ పండుగ జరిపారటిఆర్ఎస్అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు కనుమూరి వెంకటేశ్వరరావు మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తా రు నాగేశ్వరరావు, రైతు బంద్ మండల కన్వీనర్ చావా వేణు బాబు, టిఆర్ఎస్ మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు నల్లమల శ్రీనివాసరావు గూగులోత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## హోళీ వేడుకలు



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి: నియోజక వర్గంలో పట్టణంలో హోలీ పండుగ సందర్భంగా రంగులు ఆడి ఆట పాట తో ప్రజలు వైభవంగా జరుపుకున్నారు హిందుస్థాన్ కమిటీ నాయకుడు బాల్ రెడ్డి ఈ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు అదేవిధంగా బిజెపి నియోజకవర్గ నాయకులు యు రమేష్ ఆధ్వర్యంలో పండుగను తన ప్రజలు నాయకులు కార్యకర్తలు వైభవంగా జరుపుకున్నారు రాత్రి సమయంలో కాముని పెంచి వాటిని కాల్చివేశారు మాటలతో ప్రజలు యువకులు నాయకులు వైభవంగా పండుగను జరుపుకున్నారు పండుగ సందర్భంగా తాండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పైలెట్ రోహిత్ రెడ్డి పేద ప్రజలకు నియోజకవర్గ ప్రజలకు హోలీ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు ఈ పండుగను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తు చర్యలు తీసుకున్నారు గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు ఆటపాటలతో పండుగను జరుపుకొని ఉత్తరంగా వీధుల్లో తిరిగారు ఆటపాటలతో తాండూర్ నియోజకవర్గంలో హోలీ పండుగ వైభవంగా జరిగింది.


## అతి త్వరలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు: ఎమ్మెల్యే డా. సంజయ్



జగిత్యాల, మార్చి18 ( ప్రజాపాలన ప్రతినిధి): పట్టణములో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నుకపల్లి డబల్ బెడ్ రూం ఇండ్లను కౌన్సిలర్ లు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పరిశీలించినారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణ నిరుపేద ప్రజల చిరకాల కోరిక డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణమని నూక పల్లి లోని 4520 డబుల్ బెడ్రూం నిర్మాణాలను ఈరోజు కౌన్సిలర్ల, నాయకులతో, అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందని ఇక్కడి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాష్ట్రానికే తలమానికం అని, లక్ష జనాభా ఉన్న ఏ పట్టణంలో కూడా ఇంత పెద్ద మొత్తంలో నిర్మాణాలు జరగడంలేదని, దాదాపు 20 వేల మందికి ఈ కార్యక్రమం ద్వారా గూడు, నీడ ను కల్పిస్తున్నామని భరోసా ఇచ్చారు. దాదాపు 70 శాతం నిర్మానాలు పూర్తయ్యాయని, నిర్మాణాలను స్థానిక కౌన్సిలర్లు టిఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించడం జరిగిందని అన్నారు. కరోనా మహమ్మారి వల్ల ఒక రెండు సంవత్సరాల కాలం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణాలు లో కొంత ఆలస్యం అయిందని, 4440 ఇండ్లకు స్లాబ్ పూర్తి అయ్యాయని, 520 గోడలు పూర్తయినాయని, 200 ఇండ్లు పూర్తయి వైట్ వాష్ సైతం అయిందని, 2000 ఇండ్లలో 80 ఇండ్లకు స్లాబ్ పూర్తి కావాల్సి ఉందని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు, దళిత, మైనార్టీ వర్గాలకు, బిసి లకు అతి త్వరలోనే ఈ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఏలాంటి పైరవీలు లేకుండా అందుతాయని, సొంతగా నిర్మిస్తే దాదాపు 20లక్షల విలువ అవుతుందని అలాంటి ఇళ్లను ప్రభుత్వము ప్రజలకు అందిస్తుందని, త్వరలోనే డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అందిస్తామని భరోసా కల్పించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలకు సహకరిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కెటిఆర్, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ కవితక్క కి పట్టణ ప్రజల పక్షాన ధన్యవాదాలు అని అన్నారు. జగిత్యాల పట్టణ నాయకులు ప్రజలు నూక పల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వచ్చి పరిశీలించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యే వెంట కౌన్సిలర్ల, నాయకులు,అధికారులు, తదితరులు ఉన్నారు.




## ప్రేమ్ కుమార్ లైఫ్ తో ఆడుకుంటున్నదెవరు..?




యువ హీరో సంతోష్ శోభన్ నటించిన యూత్ ఫుల్ రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ "ప్రేమ్ కుమార్". అభిషేక్ మహర్షి అనే కొత్త దర్శకుడు తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో రాశీ సింగ్ హీరోయిన్ గా నటిస్తోంది. సారంగ ఎంటర్టైన్మెంట్స్ ప్రై.లి. పతాకంపై శివప్రసాద్ పన్నీరు ఈ సినిమాని నిర్మిస్తున్నారు.ఇప్పటికే 'ప్రేమ్ కుమార్' చిత్రం నుంచి విడుదలైన ఫస్ట్ లుక్ - గ్లింప్స్ మంచి స్పందన తెచ్చుకున్నాయి. ఇటీవల వచ్చిన 'నీలాంబరం' శ్రోతలను విశేషంగా అలరించింది. ఈ సినిమాలో పెళ్లి అవ్వడం లేదని సతమతమయ్యే చింతపిక్కల ప్రేమ్ కుమార్ అనే యువకుడిగా సంతోష్ శోభన్ కనిపించనున్నారు.నేడు హోలీ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ మేకర్స్ ఆసక్తికరమైన కార్టూన్ పోస్టర్ ని వదిలారు. 'రంగులతో ఆడుకుంటున్నారా!! ఇక్కడ ప్రేమ్ కుమార్ గాడి జీవితంతో ఆడుకుంటున్నారు. పర్లేదు మీరు ఎంజాయ్ చెయ్యండి' అని పేర్కొన్నారు.ఈ పోస్టర్ లో సంతోష్ పెళ్లికొడుకు గెటప్ లో ఒక చేతిలో తాళి పట్టుకొని మరో చేతిలో భూతద్దం పట్టుకొని కనిపిస్తున్నాడు. 'నా లైఫ్ లో ఎలాగో కలర్ లేదు.. మీరైనా రకరకాల రంగులతో పండగ చేస్కోండి' అని ప్రేమ్ కుమార్ చెబుతున్నాడు. మనోడి పెళ్లి గోల ఏంటో తెలియాలంటే సినిమా రిలీజ్ అయ్యే వరకు ఆగాల్సిందే.'ప్రేమ్ కుమార్' చిత్రానికి అభిషేక్ మహర్షి – అనిరుధ్ కృష్ణమూర్తి కలిసి కథ అందించారు. అనంత్ శ్రీకర్ సంగీతం సమకూర్చగా.. కిట్టు విస్సాప్రగడ పాటలు రాసారు. రాంపీ నందిగాం సినిమాటోగ్రఫీ.. గ్యారీ బీహెచ్ ఎడిటింగ్ వర్క్ చేశారు.ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమాకు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలోనే ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

## 'లవ్ మౌళి' రంగుల హోలీ హంగామా




ప్రేమకథా చిత్రాలతో హీరోగా మంచి గుర్తింపుని సొంతం చేపుకున్న యంగ్ హీరో నవదీప్ తాజాగా తన పంథాని మార్చాడు. కొత్త తరహా చిత్రంతో సరికొత్త మేకోవర్ తో నటిస్తున్న చిత్రం 'లవ్ మౌళి'. రొమాంటిక్ లవ్ స్టోరీగా రోడ్ జర్నీ నేపథ్యంలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. అవనీంద్ర దర్శకత్వం వహించారు. నైరా క్రియేషన్స్ బ్యానర్ పై ప్రశాంత్ తాటికొండ ఈ మూవీని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన నవదీప్ లుక్ సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తోంది.గుబురు గడ్డం.. గుర్తు పట్టలేని స్థాయిలో పెరిగిన బారీ జుట్టు వెరసి హీరో నవదీప్ మేకోవర్ అందరిని షాక్ కు గురిచేసింది. ఎప్పుడూ మీసం కూడా కనిపించకుండా ట్రిమ్ షేవ్ చేసుకుని కనిపించే నవదీప్ ఉన్నట్టుండి బారు గడ్డం.. గుబురు మీసాలు బారీ జుట్టుతో స్వామీజీల మారిపోయి కనిపించిన తీరు ప్రతీ ఒక్కరినీ షాక్ కు గురిచేసింది.బైక్ ట్రావెలర్ గా నవదీప్ పాత్ర చాలా కొత్తగా వుంది. ఇటీవల వాలెంటైన్స్ డే సందర్భంగా హీరోయిన్ పంఖురీ గిద్వానీ కి సంబంధించిన ఫస్ట్ లుక్ గ్లింప్స్ ని కాజల్ అగర్వాల్ విడుదల చేసింది.ఈ వీడియోలో నవదీప్ లిప్ లాక్ తో రచ్చ చేయడంతో సినిమా ఓ రేంజ్ లో వుంటుందనే అంచనాకు వచ్చేశారు ఆడియన్స్. తాజాగా హోలీ సందర్భంగా టీజర్ ని మేకర్స్ రిలీజ్ చేశారు. తెల్లని కాన్వాస్ పై రంగులు విరజిమ్ముతూ నవదీప్ కనిపించిన తీరు ఆకట్టుకుంటోంది. విరహ గీతం నేపథ్యం లో వచ్చే సన్నివేశాలతో ఈ టీజర్ ని రూపొందించారు. 'లవ్ మౌళీ' చిత్రానికి గోవింద్ వసంత సంగీతం అందించారు.సరికొత్త కథతో రూపొందుతున్న ఈమూవీపై నవదీప్ భారీ హోప్స్ పెట్టుకున్నాడు. త్వరలోనూ ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ మూవీ నవదీప్ నమ్మకాన్ని ఎంత వరకు నిలబెడుతుందో... అతని కెరీర్ కి ఏ స్థాయిలో ప్లస్ గా మారుతుందో తెలియాలంటే ఈ మూవీ రిలీజ్ వరకు వేచి చూడాల్సిందే.ఈ చిత్రానికి పాటలు అనంతశ్రీరామ్ ఆర్ట్ కిరణ్ మామిడి ఫొటోగ్రఫీ ఎడిటింగ్ దర్శకత్వం అవనీంద్ర.

## 'బాగుంది కదా' జయమ్మ క్లాస్ మెలోడీ!

యాంకర్ సుమ కనకాల ఓవైపు బుల్లి తెరపై...సినిమా ఈవెంట్లతో బిజీగా ఉంటూనే వచ్చిన సినిమా అవకాశాల్ని సద్వినియోగం చేసుకుంటుంది. ఇప్పటికే ఆమె వెండి తెరపై నటిగా ఆమె ముద్ర వేసారు. చాలా సినిమాల్లో సపోర్టింగ్ పాత్రల్లో ప్రేక్షకుల్ని మెప్పించిన సంగతి తెలిసిందే. తాజాగా సుమ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'జయమ్మ పంచాయతీ'. ఇందులో సుమ సాహసోపేతమైన పాత్రలో నటిస్తున్నారు. "పల్లెటూరి డ్రామాగా రూపొందిన చిత్రమిది. ఎవరికీ.. దేనికీ లొంగని పల్లెటూరి మహిళగా సుమ తెరపై కనిపించనున్నారు.ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలతో సినిమాపై పాజిటివ్ వైబ్ మొదలైంది. ఇక ఈసినిమా ప్రచారం కోసం టాలీవుడ్ స్టార్స్ రంగంలోకి దిగడం విశేషం. సినిమా టైటిల్ పోస్టర్ ని..ఫస్ట్ లుక్ పోస్టర్ ని మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఆవిష్కరించగా.. నేచురల్ స్టార్ నాని తొలి లిరికల్ సింగిల్ ని రిలీజ్ చేసారు.అటుపై టాలీవుడ్ హంక్ రానా దగ్గుబాటి టీజర్ ని రిలీజ్ చేసారు. ఇలా టాప్ సెలబ్రిటీలంతా సినిమా కోసం కదలడం కలిసొచ్చే అంశంగా మారింది. ఆ రకంగా ప్రచార చిత్రాలకు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది.తాజాగా 'బాగుంది కదా' అంటూ సాగే లిరికల్ సాంగ్ ని మేకర్స్ రిలీజ్ చేసారు. "నువ్వో రెక్క..అరెరే నేనో రెక్క రెక్కలు రెండు కలిపి చూద్దాము ఇంక మనదే కాదా? చుక్కల ఆకాశం" అంటూ సాగే పాట శ్రోతల్ని ఆకట్టుకుంటుంది. సంగీత దిగ్గజం ఎమ్. ఎమ్ కీరవాణి ఈ సినిమాకి బాణీలు సమకూర్చడంతోనే మ్యూజికల్ గా సినిమా ముందే హిట్ అయింది. తాజాగా ఆ సక్సెస్ ని లైవ్ లో చూస్తున్నాం. బాగుంది కదా సాంగ్ సంగీత ప్రియుల్ని ఆలరిస్తుంది.పాటలో హీరో..హీరోయిన్ల బాల్యం దశ ని హైలైట్ చేసారు. అందమైన విలేజ్ వాతావరణ.. గ్రీనరీ.. సెలయేరు అందాలు ఆద్యంతం విజువల్ గా ఆకట్టుకుంటున్నాయి. బాల్యంలోనే మొదలైన ప్రేమ దగ్గర నుంచి పెరిగి పెద్దైన వైనాన్ని పాటలో ఎంతో అందంగా రివీల్ చేసారు. సాహిత్యం బాగుంది.ఈ చిత్రానికి విజయ్ కుమార్ కలివరపు దర్శకత్వం వహించారు. వెన్నెల క్రియేషన్స్ పతాకంపై బలగ ప్రకాష్ నిర్మించారు. అన్ని పనులు పూర్తిచేసి ఏప్రిల్ 22న ప్రేక్షకుల ముందుకు తీసుకు రావడానికి సన్నాహాలు చేస్తున్నారు

## కేజీఎఫ్ నుంచి తూఫాన్ వచ్చేస్తోంది




సైలెంట్ గా వచ్చి 2018లో మోన్స్టర్ హిట్ ని సొంతం చేసుకుని దేశ వ్యాప్తంగా సంచలనాలు సృష్టించిన చిత్రం 'కేజీఎఫ్ చాప్టర్ 1'. కన్నడ రాకింగ్ స్టార్ రాఖీ భాయ్ యష్ హీరోగా నటించిన ఈ చిత్రం రాత్రికి రాత్రి అతన్ని పాన్ ఇండియా స్టార్ గా మార్చింది. వన్ ఫిల్మ్ వండర్ అనిపించుకున్న దర్శకుడు ప్రశాంత్ నీల్ ని క్రేజీ డైరెక్టర్ ల జాబితాలో చేర్చింది. ముకింగ్ టేకింగ్ పరంగా 'కేజీఎఫ్ చాప్టర్ 2' పై ప్రశంసల వర్షం కురిపించి. యాక్షన్ మూవీని ఎక్కడా బోర్ అనిపించకుండా డిఫరెంట్ స్క్రీన్ ప్లేతో దర్శకుడు నడిపించిన తీరు సినిమాని దేశ వ్యాప్తంగా బ్లాక్ బస్టర్ హిట్ గా నిలబెట్టింది.ప్రస్తుతం ఈ మూవీకి సీక్వెల్ గా వస్తున్న చిత్రం 'కేజీఎఫ్ చాప్టర్ 2'. తొలి పార్ట్ సంచలన విజయం సాధించడంతో పార్ట్ 2పై అంతకు మించి అంచనాలు ఏర్పడ్డాయి. దీంతో ఈ మూవీ ఎప్పుడెప్పుడు థియేటర్లలో సందడి చేస్తుందా? అని అభిమానులు దేశ వ్యాప్తంగా ఎదురుచూస్తున్నారు. ఎట్టకేలకు ఈ మూవీ రిలీజ్ ని చిత్ర బృందం ఇటీవల హీరో యష్ పుట్టిన రోజు సందర్భంగా ప్రకటించింది. ఏప్రిల్ 14న ఐదు భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో ఈ మూవీని రిలీజ్ చేయబోతున్నట్టుగా ప్రకటించారు.రిలీజ్ డేట్ ని వెల్లడిస్తూ కొత్త పోస్టర్ ని కూడా విడుదల చేశారు. కానీ అప్పటి నుంచి ఈ మూవీ నుంచి ఎలాంటి అప్ డేట్ రావడం లేదని ఈ స్థాయి భారీ పాన్ ఇండియా మూవీ రిలీజ్ కు టైమ్ దగ్గర పడుతున్నా మేకర్స్ ప్రమోషన్స్ ని ప్రారంభించడం లేదని ఫ్యాన్స్ చాలా రోజులుగా అసంతృప్తితో వున్నారు. ఇటీవల మేకర్స్ ట్రైలర్ ని మార్చి 27న విడుదల చేస్తామని ప్రకటించినా అభిమానుల్లో ఎలాంటి స్పందన లేదు.'ఆర్ ఆర్ ఆర్' కారణంగానే 'కేజీఎఫ్ చాప్టర్ 2' ప్రమోషన్స్ ని చేయడం లేదని దీనికి రాజమౌళి ప్రధాన కారణమని యష్ ఫ్యాన్స్ ఇటీవల ఆరోపణలు కూడా చేశారు. అయితే అభిమానులు గోలని వారి బాధని అర్థం చేసుకున్న మేకర్స్ మొత్తానికి 'కేజీఎఫ్ 2' ప్రమోషన్స్కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు. ఈ నెల 21 సోమవారం నుంచి ఈ మూవీ ప్రమోషన్స్ ని జోరుగా ప్లాన్ చేశారు. ఈ నెల 21న ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ లిరికల్ వీడియోని 'తుఫాన్ .. పేరు తో సోమవారం ఉదయం 11:07 నిమిషాలకు విడుదల చేస్తున్నట్టుగా దర్శకుడు చిత్ర నిర్మాణ సంస్థ శుక్రవారం హోలీ సందర్భంగా ప్రకటించింది.ఇందుకు సంబంధించిన ఓ పోస్టర్ ని కూడా విడుదల చేసింది. చిన్న పిల్లలపై ఈ పాట సాగనున్నట్టుగా తెలుస్తోంది. గత కొన్ని రోజులుగా 'కేజీఎఫ్ 2' ప్రచార కార్యక్రమాలు ప్రారంభించడం లేదని మేకర్స్ పై అలిగి నిరసన వ్యక్తం చేస్తున్న అభిమానులు తాజా ప్రకటనతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారట.ఏప్రిల్ 14న ఈ మూవీని భారీ స్థాయిలో కన్నడ తెలుగు తమిళ మలయాళ హిందీ భాషల్లో రిలీజ్ చేయబోతున్నారు. సంజయ్ దత్ అధీరాగా రవీనా టాండన్ ప్రైమ్ మినిస్టర్ రమికాసేన్ గా నటించిన ఈ చిత్రంలో ప్రకాష్ రాజ్. రావు రమేష్ కీలక పాత్రల్లో నటించారు.

## ఆ నిర్మాత మాటలతో ఆరు నెలలు అద్దం లో చూసుకోలేదు




బాలీవుడ్ ప్రేక్షకులతో పాటు దేశవ్యాప్తంగా సినీ అభిమానులకు సుపరిచితురాలు విద్యాబాలన్. ఇండియాస్ బిగ్గెస్ట్ స్టార్ హీరోయిన్ లలో మొదటి వరుసలో ఈమె ఉంటారు అనడం లో సందేహం లేదు. సుదీర్ఘ కాలంగా హీరోయిన్ గా కొనసాగుతూ వస్తున్న విద్యా బాలన్ ఇప్పటికి కూడా లేడీ ఓరియెంటెడ్ సినిమా లతో దూసుకు వెళుతోంది. ఒకానొక సమయంలో ఈమె చాలా లావు అయినప్పటికి ఏమాత్రం ఆత్మ విశ్వాసం కోల్పోకుండా సినిమాల్లో చేస్తూనే వచ్చింది.అనారోగ్య కారణాల వల్ల ఆమె బరువు పెరగడం పెరిగినా కూడా ఆ ఇబ్బందిని ఎప్పుడూ కూడా లోపంగా చూడలేదు. తన ఫిజిక్ కి తగ్గ పాత్రలను చేస్తూ ఎప్పటికప్పుడు బాలీవుడ్ ప్రేక్షకులను అలరిస్తూనే వచ్చింది. తాజాగా నటించిన సినిమా జల్సా సినిమా అమెజాన్ ప్రైమ్ లో విడుదలకు సిద్ధమైంది. ఈ సినిమా ప్రమోషన్ లో భాగంగా మీడియాతో మాట్లాడుతూ కెరీర్ ఆరంభంలో తాను ఎదుర్కొన్న ఇబ్బందులను గురించి విద్యాబాలన్ చెప్పుకొచ్చింది.చాలా మంది నిర్మాతలు సినిమా ఆఫర్ ఇచ్చినట్టే ఇచ్చి తర్వాత నోటీసు కూడా ఇవ్వకుండానే తప్పించారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. సినిమా ఆఫర్ల కోసం ప్రయత్నం చేస్తున్న సమయం లో ఒక నిర్మాత తనను అత్యంత దారుణంగా అవమానించాడు. ఆయన మాటలు విన్న తర్వాత నేను ఆరు నెలల పాటు కనీసం అద్దం లో నన్ను నేను చూసుకోవడానికి కూడా ఇబ్బంది పడేదాన్ని. ఆయన మాటలు అంతగా ఆత్మ విశ్వాసాన్ని దెబ్బతీశాయి.ఇంకా పలువురు నిర్మాతలు కూడా తనను తీవ్రంగా అవమానించారంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. ఒకప్పుడు నాతో సినిమాలు చేస్తానని ఆ తర్వాత వద్దన్న నిర్మాతలు ఇప్పుడు సినిమాలు చేసేందుకు డేట్లు కావాలని ఫోన్లు చేస్తూ ఉంటారు. వారందరిని కూడా నేను తిరస్కరించానని చెప్పుకొచ్చింది. హీరోయిన్ గా బాలచందర్ దర్శకత్వం లో రెండు సినిమాలు చేసేందుకు అవకాశం వచ్చింది.ఆ ఆనందంలో ఉన్న సమయంలో కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా తప్పించినట్లు ఆమె చెప్పింది. సినిమా ఆఫర్లు చేజారిన సమయం లో గంటల తరబడి రోడ్డు మీద నడుస్తూ ఏడుస్తూ ఉండేదాన్ని. ఒకానొక సమయంలో మెరైన్ డ్రైవ్ నుంచి బాంద్రా వరకు నడిచాను అంటూ చెప్పుకొచ్చింది.మూడు సంవత్సరాల పాటు తాను ఏం చేసినా కూడా ప్రయోజనం లేకుండా పోయిందని.. దాంతో తాను చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాను అంటూ చెప్పుకొచ్చింది. కానీ పట్టుదలతో సినిమాల్లో ప్రయత్నించిన విద్యా బాలన్ ఇప్పుడు బాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా వెలుగు వెలుగుతోంది. ఆమె నటించిన జల్సా సినిమా పై అంచనాలు భారీగా ఉన్నాయి. మరి అంచనాలుకు తగ్గట్లుగా సినిమా ఉంటుందా అనేది చూడాలి. .

## వరుణ్ "గని" ట్రైలర్ కి సూపర్ రెస్పాన్స్




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా కిరణ్ కొర్రపాటి దర్శకత్వం లో తెరకెక్కుతున్న తాజా చిత్రం గని. అల్లు బాబీ కంపనీ మరియు రినైస్సన్స్ పిక్చర్స్ పతాకంపై అల్లు బాబీ మరియు సిద్ధు ముద్ద లు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సాయి మంజ్రేకర్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం నుండి విడుదల అయిన ప్రచార చిత్రాలు, వీడియో లకి ప్రేక్షకుల నుండి, అభిమానుల నుండి విశేష స్పందన లభిస్తోంది.తాజాగా ఈ చిత్రం నుండి ట్రైలర్ ను చిత్ర యూనిట్ విడుదల చేయడం జరిగింది. ఈ ట్రైలర్ కి యూ ట్యూబ్ లో భారీ వ్యూస్ వచ్చాయి. ఒక్క రోజు లోనే 5 మిలియన్స్ కి పైగా వ్యూస్ రాగా, 214కే కి పైగా లైక్స్ వచ్చాయి. జగపతి బాబు, ఉపేంద్ర, సునీల్ శెట్టి, నవీన్ చంద్ర తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని ఏప్రిల్ 8 వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తుంది.

PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989